వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 10, అక్టోబర్, 2022 16 పేజీలు

## కమనీయంగా వేట వెంకటేశ్వరుని కళ్యాణం



16లో..

# పోలీసుల అదుపులో మావోలు..?

2లో..

తాడ్వాయి, ప్రభాతవార్త :
అనారోగ్యానికి గురై వైద్యం కోసం వచ్చిన మావోయిస్టులు ఆదివారం పోలీసులకు పట్టుబడిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే మావోయిస్టులకు విషజ్వరాలు ప్రబలి వైద్యం కోసం వెళ్ళి పోలీసులకు చిక్కినట్లు సమాచారం. దీనిని బట్టి చూస్తే జ్వరాల భారిన పడి అనారోగ్యానికి గురైన వారు ఇంకా ఎంతమంది ఉన్నారో అని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు మహిళా అగ్రనేతలు గోదావరి నది దాటి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు సమాచారం. జ్వరం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ నాయకుడితో కలిసి పట్టణాలకు వెళ్ళినట్లుతెలిసింది.







పట్టుబడిన మహిళా నక్సల్స్



సహకరించిన కాంగ్రెస్ నాయకుడు

- ఛత్తీస్‌ఘడ్ నుండి హన్మకొండలో ప్రత్యక్షమైన వైనం
- పక్కా సమాచారంతో తనిఖీలు
- పెద్దఎత్తున గాలింపు చర్యలు
- డీజీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు
- గొత్తికోయ గూడెంపై డేగకన్ను

# జేబులో దెయ్యం

- శరీరంపై రేడియేషన్ తీవ్ర ప్రభావం
- ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం
- జాగ్రత్తలే మేలంటున్న వైద్యులు

2లో..



కరీంనగర్ వరంగల్ , ప్రభాతవార్త:
స్మార్ట్ ఫోన్ల వినియోగం ప్రజల జీవితంలో సర్వసాధారణమై పోయింది. ఒకప్పుడు మనిషికి కంటి నిండా నిద్ర కడుపు నిండితే చాలనుకునే వారు. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయి. ఆహారం లేకుండా ఉంటారేమో కానీ సెల్‌ఫోన్ లేకుండా ప్రస్తుతం ప్రజలు ఉండలేని పరిస్థితి.

మన ఊరు - మన బడి

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



16 లో..

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

పెద్దవంగర, ప్రభాతవార్త : బడులను బలోపేతం చేస్తూ విద్యారంగాన్ని పటిష్ట పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దానికనుగుణంగానే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో ఎ.3.12 గుంటల భూమిలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

# అన్ని రకాలుగా అభివృద్ధి

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

16లో..



పెద్దవంగర,ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలాల విభజనలో భాగంగా పెద్దవంగర మండలం నూతనంగా ఏర్పాటు అయినప్పటి నుండి మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటి వరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

# జేబులో దెయ్యం

(మొదటి పేజీ తరువాయి..)

బ్యాటరీ అయిపోయినా.. డాటా అయిపోయినా.. తెగ ఆందోళన చెందుతూ ఏదో కోల్పోయినట్లు హడావుడి చెందుతారు. అయితే స్మార్ట్ ఫోన్‌వల్ల వచ్చే లాభాలే కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు, నిపుణులు అధ్యయనాల్లో వెల్లడవుతున్నాయి. ఈ మధ్యకాలంలో స్మార్ట్‌ఫోన్లలో గేమింగ్ వ్యసనం కూడా చాలా పెరిగింది. గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఇది ఎంత ప్రాణాంతకమో కూడా నిరూపితమైంది. ఇవన్నీ కాకుండా ఎవరూ పట్టించుకోని ఇంకో సర్వసాధారణ విషయం రేడియేషన్ ఎఫెక్ట్. మొబైల్ రేడియేషన్‌తో పాటు టవర్ రేడియేషన్ ఆరోగ్యంపై తీవ్ర చూపిస్తోంది. ఒక డివైజ్‌తో మరొక డివైజ్‌ను అనుసంధానించాలంటే నెట్‌వర్క్ చాలా అవసరం. మొబైల్ ఫోన్ల వినియోగంలో నెట్‌వర్క్ టవర్లు కూడా అంతే అవసరం. మొబైల్ ఫోన్ల నెట్‌వర్క్ కోసం టెలికాం కంపెనీలు పలుప్రాంతాల్లో అవసరాన్ని బట్టి టవర్లను ఏర్పాటు చేస్తుంటాయి. నెట్‌వర్క్ల విషయంలో రేడియేషన్ టవర్, మొబైల్ నుంచి వస్తుంది. వినియోగదారులు మొబైల్ నెట్‌వర్క్ టవర్ రేడియేషన్‌ను చెక్ చేసే చాన్స్ లేదు. కానీ మొబైల్‌ఫోన్‌లో మాత్రం రేడియేషన్ చెక్ చేసుకునే అవకాశముంది. చేస్తుంది. టవర్ రేడియేషన్ ప్రత్యక్షంగా ఉండకపోయినప్పటికీ శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ ఫోన్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటే రేడియేషన్ ప్రభావం రెండింతలు ఉంటుంది. వివిధ రకాల కంపెనీల మొబైల్ ఫోన్లు ప్రత్యేకమైన తరంగాలను విడుదల చేయడం కారణంగా సాధారణ జీవితానికి హానికరంగా మారి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మొబైల్ రేడియేషన్ కారణంగా మానసిక కుంగుదలతో పాటు ఎన్నో ప్రాణాంతక వ్యాధులు కూడా వచ్చే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ రేడియేషన్ చెక్ చేయాలనుకుంటే మొబైల్ నుంచి“ స్టార్‌యాష్07 యాష్” నంబర్ డయల్ చేయాల్సి ఉంటుంది. ఈ నెంబర్‌ను డయల్ చేసిన తర్వాత మొబైల్ స్క్రీన్‌పై హెడ్, బాడీకి సంబంధించిన రేడియేషన్ స్థాయిని చూపిస్తుంది.

రేడియేషన్‌తో ఆరోగ్య సమస్యలు: మొబైల్ రేడియేషన్ బ్రెయిన్ క్యాన్సర్, కంటి సమస్యలు, ఒత్తిడి, న్యూరోడెజెనరేటివ్ సమస్యలు, హార్ట్ ఎటాక్, సంతానోత్పత్తి, వినికిడి వంటి సమస్యలకు కారణం అవుతుంది. ఎయిమ్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) చేసిన ఒక అధ్యయనంలో మొబైల్ రేడియేషన్ అనేది.. ఒక వ్యక్తి చెవిటి ఇంకా నపుంసకత్వానికి కూడా కారణం అవుతుందని పేర్కొంది. స్యార్ ప్రకారం ఏదైనా స్మార్ట్ ఫోన్, ట్యాబ్లెట్ లేదా ఇతర స్మార్ట్ డివైజ్ రేడియేషన్‌లో కిలో గ్రాముకు 1.6 వాట్స్‌కు మించి ఉండకూడదని నిబంధనలున్నాయి. ఈ నియమం శరీరం నుంచి డివైజ్ 10ఎంఎం దూరానికి కూడా వర్తిస్తుంది. ఫోన్‌లో మాట్లాడడం లేదా జేబులో పెట్టుకునే మొబైల్ రేడియేషన్ పరిమితి మించి ఉన్నట్లయితే అది ఆరోగ్యానికి ప్రమాదకరంగా గుర్తించాల్సి ఉంటుంది. ఫోన్ ఎస్సెన్స్ వ్యాల్యూ కిలోకు 1.6 వాట్స్ మించి ఉంటే వెంటనే ఫోన్‌ను మార్చాల్సి ఉంటుందని లేకపోతే ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

నివారణ ఒక్కటే మార్గం : టెక్నాలజీ నిపుణుల సూచనల మేరకు ఏదైనా డివైజ్ పూర్తిగా రేడియేషన్ మినహాయింపు ఉండదు. రేడియేషన్ ఎఫెక్ట్ కొంతమేరకే నివారించవచ్చు. మొబైల్ ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు మాట్లాడితే మొబైల్ రేడియేషన్ 10 రెట్లు పెరిగే అవకాశముంది. మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు, బ్యాటరీ తక్కువగా ఉన్నట్లయితే వీలైనంత మొబైల్‌లో మాట్లాడకపోవడమే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. హెడ్‌ఫోన్స్ ఉపయోగిస్తే శరీరంపై రేడియేషన్ ప్రభావం కొంతమేర తగ్గుతుందని వైద్యులు, టెక్నాలజీ నిపుణులు సూచిస్తున్నారు.

# పోలీసుల అదుపులో మావోలు...?

(మొదటి పేజీ తరువాయి..)

ఏజెన్సీ అన్ని పోలీసుస్టేషన్‌లను పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం చేసినట్లు సమాచారం.

**సినీపక్కీలో పట్టుబడిన ఇద్దరు మహిళలు, మరో వ్యక్తి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని రహదారులను పోలీసులు రహస్యంగా కట్టుదిట్టం చేశారు. దిగ్బంధం చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఏజెన్సీలో మెరుగైన వైద్యం దొరకకపోవడంతో అప్పటికే పరిస్థితి విషమించి అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసు అధికారులు రంగంలోకి దిగి గాలించగా హన్మకొండలో పట్టుపడినట్లు తెలిసింది. వైద్యం కోసం వచ్చి పట్టుబడిన మహిళా నక్సలెట్‌లను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరొక ఇద్దరు మహిళలు ఏజెన్సీలోనే ఉన్నారా ..? పట్టణాలకు వచ్చారా అనేది కూపీ లాగుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు పట్టుబడడం కలకలం రేపింది. మావోయిస్టు నక్సల్స్‌కు వైద్యం చేయించేందుకు వచ్చిన భూపాలపట్నంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పట్టుబడడంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన వెనుక ఇంకా ఎంతమంది హస్తం ఉంది. ఎవరెవరు ఉన్నారో ఆ దిశగా వ్యూహరచన చేస్తున్నట్లు తెలిసింది. వీరు కాకుండా మరొక ముగ్గురు మహిళలు జ్వరాల భారిన పడి ఎక్కడో ఒక చోట చికిత్స పొందుతున్నట్లు, పట్టుబడిన మహిళల ద్వారా సమాచారం పోలీసులకు చిక్కింది. ఆ కోణంలో గాలిస్తున్నట్లు తెలిసింది.

**గొత్తికోయ గూడెంపై దేగకన్ను**

ములుగు జిల్లాలోని 9 మండలాలలో నివసిస్తున్న గొత్తికోయగూడెంలపై పోలీసులు దేగకన్ను వేశారు. ఈ క్రమంలో గూడెం గూడెం తనిఖీ చేస్తూ కొత్తగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, లేని యెడల తగిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జ్వరాల భారిన పడిన మహిళా నక్సల్స్ తప్పకుండా గూడెంలలోనే తలదాచుకుని ఉంటారని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏజెన్సీ గ్రామాలలో పోలీసులు రంగంలోకి దిగి వాహనాలను తనిఖీ చేపట్టారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం ఇద్దరు మహిళా అగ్రనేతలు డీజీపీ ఎదుట లొంగిపోవడం అనారోగ్యానికి గురై లొంగిపోయినట్లు తెలిసింది. దీంతో మహిళా నక్సల్స్‌కు భారీ ఎత్తునే విషజ్వరాలు ప్రబలి ఉంటాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పోలీసులు అప్రమత్తం అయ్యి గోదావరి పరివాహక ప్రాంతాల వెంబడి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామాల నుండి పట్టణాలకు వెళ్ళే వాహనాలను నిష్టంగా పరిశీలిస్తున్నారు.

# ఘనంగా శబరి స్మృతి యాత్ర

## ఆకట్టుకున్న ఆదివాసీ గిరిజనుల కొమ్ము నృత్యం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం శబరిస్మృతి యాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తశబరి చిత్రపటంతో, ఉత్సవమూర్తులతో ఆదిమ జాతుల ఆధ్వర్యంలో, భక్తులతో సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో, రేలా నృత్యాలతో నగర సంకీర్తనలలో భాగంగా భద్రాచలం పట్టణ పురవీధులలో తిరుగుతూ శబరి స్మృతియాత్ర ఘనంగా నిర్వహించారు. స్మృతియాత్ర అనంతరం ఉత్సవ మూర్తులను రామాలయంలోని చిత్రకూట మండపంలో వేంచేపు చేసి శ్రీస్వామి వారికి గిరిజనుల తీసుకుని వచ్చిన ప్రత్యేక పూలతో, పండ్లతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ .. ఆశ్వయుజం పౌర్ణమి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఈ శబరిస్మృతి యాత్ర జరుగుతుందని, ప్రతియేడు శబరి స్వగ్రామంలో నిర్వహించాల్సిన ఈ తంతు, ఇటీవల వచ్చిన గోదావరి వరదల రావడంతో రామరథం పర్యటించడానికి వీలుకాని కారణంగా ఆ గ్రామం నుండి భక్తులను, గ్రామస్తులను భద్రాచలం పట్టణానికి తీసుకుని వచ్చి వారికి సకాల ఏర్పాట్లు సమకూర్చి భద్రాద్రిలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని శ్రీస్వామి వారి సేవలో పాల్గొని తీర్థప్రసాద వితరణ గావించారు.








# రామయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవీ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవీ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈమెకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, దేవస్థాన పండితులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థాన ప్రాసిస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



# కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



రామాయణం అనే గొప్ప మహాకావ్యంతో అనుబంధాలను చాటి చెప్పిన మహర్షి వాల్మీకి అని జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు కొనియాడారు. కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోజరిగిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాల్మీకి బోయ కులంలో పుట్టి దొంగతనాలు చేస్తూ జీవనం కొనసాగించే వాడని, తను చేస్తున్న పని సరికాదని విజ్ఞత పెంచుకొని గొప్ప జ్ఞాని కాగలిగాడని అన్నారు. రామాయణం అనే మహాకావ్యంతో జీవన సంబంధాలను లోకానికి చాటారని, అంతటి గొప్ప మహర్షి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి సురేందర్, కలెక్టరేట్ ఏవో గన్యా, కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ, డి.వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు ముసలయ్య, మల్లెల రామనాథం, ఎం.కిషోర్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో నేడు గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**

ఈ నెల 10వ తేదీన సోమవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు.

# ఫిజిక్స్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న భౌతికశాస్త్రం (ఫిజిక్స్) అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అనిత ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భౌతికశాస్త్రం అధ్యాపక పోస్టు భర్తీ కొరకు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజి)లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండి, బోధనలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా, సంబంధిత సర్టిఫికేట్లు జిరాక్స్ కాపీలను అక్టోబర్ 12వ తేదీలోపు కళాశాలల సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎన్‌టీపీసీ బూడిదను ఉచితంగా సరాఫరా చేయాలి : బ్రిక్స్ యజమానులు

*రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

రామగుండం ఎన్‌టీపీసీ బూడిదను ఇటుకల తయారీదారులకు యధావిధిగా ఉచితంగా సరాఫరా చేయాలని రామగిరి మండల బ్రిక్స్ యజమానులు డిమాండ్ చేశారు. ఆదివారం రామగిరి మండలంలోని నాగేపల్లి క్రాస్ రోడ్‌లో గల బ్రిక్స్‌లో రామగిరి, కమాన్‌పూర్ బ్రిక్స్ యజమానులు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం ఎన్‌టీపీసీ యజమాన్యం గతంలో బూడిదను ఇటుకల తయారీలో ఉపయోగిస్తే ఇటుకల్లో క్వాలిటీ ఉంటుందని బూడిదను ఉచితంగా తీసుకెళ్ళి వాడుకోవాలని అనేక సందర్భాల్లో యజమాన్యం ఇటుకల తయారీ దారులకు నచ్చ చెప్పిందన్నారు. దీంతో పాటు 15 ఏళ్లనుంచి ఉచితంగా ఇటుకల తయారీదారులకు ఎన్‌టీపీసీ ఉచితంగా బూడిదను అందిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రిక్స్



యజమానులు రామగుండం ఎన్‌టీపీసీ బూడిదను వాడకంకు దీంతో యజమానులు ముందుకు వచ్చి ఇటుకలను తయారు చేస్తూ ఉపాధిని పొందుతున్నారని అన్నారు. అంతే కాకుండా అనేక మందికి స్వయంగా ఉపాధిని కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఎన్‌టీపీసీ బూడిదను టెండర్ ద్వారా మాత్రమే సరఫరా చేయడంతో ఇటుకల తయారీ దారులు బతుకులు ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. ఎన్‌టీపీసీ యజమాన్యం వేంటనే టెండర్ ద్వారా కాకుండా గతంలో వలే ఇటుకల తయారీ దారులకు ఉచితంగానే మానవతా దృష్టితో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇటుకల తయారీ దారుల, అదే విధంగా ఈ ప్రాంతంలో అనేక మందికి స్వయంగా ఉపాధిని దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ధరతో అందించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. రామగిరి ఈ కార్యక్రమంలో రామగిరి, కమాన్‌పూర్ బ్రిక్స్ యజమానులు రుంగు నర్సయ్య గౌడ్, నాడెం లింగయ్య, నల్లవెల్లి శంకర్, ముత్యాల సురేష్, ఎరవేన భూమయ్య, తాడూరి అంజయ్య, బీమాగాని నర్సయ్య, మైదం జయన్న, బొల్లంపల్లి జగన్ గౌడ్, రామిండ్ల మనోహర్ తదితరులున్నారు.

# ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించిన బీఎస్పీ నాయకులు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గుట్ట సమీపంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని బహుజన సమాజ్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు దత్తత గ్రామమైన రుద్రంగిలో గుట్టకు ఆనుకొని ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించడంతో ఇటీవల భారీ వర్షాలకు గుట్టపై ఉన్న బండరాళ్ల కూలడం జరిగిందని, కొందరు వ్యక్తులు గుట్టను ఆక్రమించుకున్నట్లు పేర్కొన్నారు. అదే ప్రదేశంలో నాణ్యత లోపంతో పంచాయతీ పాలకవర్గం, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యే వారి స్వలాభం కోసమే నిర్మించారని ఆరోపించారు. భవిష్యత్తులో అట్టి గుట్టపై ఉన్న బండరాళ్ల ఆరోగ్య ఉపకేంద్రంపై కూలే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పాలకవర్గం, అధికార పార్టీ కుమ్మక్కై ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి తగిన చర్యలు చేపట్టకపోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం గంగాధర్, నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, రుద్రంగి మండల అధ్యక్షుడు కట్కూరి శంకర్, మండల ఉపాధ్యక్షుడు గుడిసె



గంగరాజం, మండల కోశాధికారి సుంచు అనిల్ కుమార్, ఎక్జిక్యూటివ్ మెంబర్ ముద్దల భూమయ్య, రుద్రంగి మండల సోషల్ మీడియా ఇంచార్జి ఎనగందుల రాకేష్, సెక్టార్ కార్యదర్శులు కాదాసు అనిల్, లింగాల రవి, ఎనగందుల సతీష్, సీనియర్ నాయకులు కట్కూరి రమేష్, నాయకులు దయ్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభవంతులైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి

### -సర్పంచ్ దండిగ గంగు రాజన్న

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



ప్రతిభవంతులైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ దండిగ గంగు రాజన్న తెలిపారు. ఆది వారం మండలంలోని వాల్గొండ గ్రామంలో గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన పిజి విద్యార్థి పెనుగంటి సంధ్యారాణి, త్రిబుల్ ఐటిలో సీటు సాధించిన బర్రె సృజనలను ఆదివారం గ్రామా పంచాయితీ, గ్రామ కమిటిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు మున్మ్ముందు గ్రామానికి మరింత పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శాతం సుజాత, నరేష్‌రెడ్డి, ఎన్నిగంటి రాజేంధర్, లింగాల రాజేంధర్, బొల్లారం శేఖర్, ఉంగరాల సంతోష్, పవన్, సుధాకర్, పాతర్ల లక్ష్మి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి

*కురవి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున బలపాల శివారు లింగ్య తండలో చోటుచేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బలపాల గ్రామ శివారు లింగ్యా తండలో దసరా సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన సందర్భంగా క్రికెట్ టీమ్‌తో విందు చేసుకున్న నేపథ్యంలో లింగ్యా తండలోని కాంగ్రెస్ గద్దె వద్ద ఐరన్ పైపు పైకి లేపడంతో విద్యుత్ షాకుకు గురై మాలోత్ సునీల్ (24) మృతి చెందాడు. అతని మృతికి గెలుపొందిన సభ్యులే కారణమంటూ తండావాసులు, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అనుమానాస్పద కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది యాకన్న, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట - బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ మధ్య సైదాబాద్ రైల్వే గేట్‌కి దగ్గరలో వొడ్నిల సతీష్ (31) సైదాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం ఉదయం రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగలేక తిరుగుతూ బహుశా రైలు పట్టాలపై వెల్లుచుండగా ఏదో గుర్తు తెలియని రైలు బండి ప్రమాదవశాత్తుగా ఢీకొనడం వలన మృతి చెంది ఉంటాడని, మృతుని తండ్రి ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు.

## ఘనంగా చేగువేర వర్ధంతి వేడుకలు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*




చేగువేర 55వ వర్ధంతి వేడు కలను ఆదివారం మంథనిలో బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్తానిక అంబేడ్కర్ చౌరస్తాలో చేగువేర చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి చేగువేర అని ఆయన అన్నారు. క్యూబా దేశానికి స్వాతం త్ర్యం తీసుకవచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన స్పూర్తిగా యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయుకలు బూడిద తిరుపతి, వేల్పుల సురేశ్, మంథని లింగయ్య, చిరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నిరంతరంగా తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి గండి

*రామగిరి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు నిరంతరంగా వచ్చే లక్షల్లో ఆదాయంకు అక్రమ ఇసుకాసురులు నిత్యం అధికారుల కళ్ళుకప్పి గండి కొడుతూనే ఉన్నారు. ఫలితంగా నిత్యం తెలంగాణ ప్రభుత్వంకు లక్షల్లో నష్ట జరుగుతోంది. అంతే కాకుండా రామగిరి మండలంలో వివిధ గ్రామాల్లోని అవసరం పేద ప్రజలకు మంథని, ఖమ్మంపల్లి, గుంజపగుడు, ప్రాంతాల్లోంచి అక్రమంగా సరఫరా చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. గత కొద్ది 10 రోజులుగా సంబంధిత అధికారుల నిఘాతో అడ్డుకట్ట వేసినప్పట్టికీ మళ్ళీ యధావిధిగా అక్రమ ఇసుకాసురులు నిత్యం అధికారుల కళ్ళుకప్పి గండి కొడుతున్నారు. దీనికి సంబంధిత శాఖలోని కొందరు కింది స్థాయి సిబ్బంది చేతివాటంతోనే ఈ అక్రమ ఇసుకాసురులు నిత్యం రవాణా చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరీ సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని ఏ విధంగా అడ్డుకుటారో.? అక్రమ ఇసుకను పూర్తిస్థాయిలో ఏ విధంగా అరికట్టుతారో.? సంబంధిత శాఖలోని కొందరు కింది స్థాయి సిబ్బంది చేతివాటంకు ఏ విధంగా అడుకట్ట వేస్తారో.? కొద్ది రోజులు వేచి చూడాలి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

*బుగ్గారం, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కస్తూరి రవి సద్దుల బతుకమ్మ రోజు పూలకోసం చెరువులో దిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు, ఉన్న ఇల్లు కూలిపోగా వేరే ఇంటిలో అద్దెకుంటున్నారు. విషయం తెలిసిన బుగ్గారం మండల కేంద్రానికి చెందిన జక్కుల లింగన్న 5 వేల రూపాయలు, భారతపు గంగాధర్, కప్పల మల్లేష్, తాడేపు పృథ్వి, గొబ్లాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ తమవంతుగా 10 వేల రూపాయలు ఆ కుంటుంబానికి ఆర్థికసాయంగా ఆదివారం వారి ఇంటి వద్ద అందజేశారు. వారు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇల్లు వీరి కుటుంబానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి

*ఖానాపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరికి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొంగర అర్జున్‌రావు ఈ నెల 3వ తేదిన ఆయన కుమారుడు చనిపోగా హైదరాబాద్‌కు వెళ్లారు. తిరిగి ఈ రోజు ఇంటికి చేరుకొని వచ్చి చూస్తే ఇంటి తాలం పగులగొట్టి బీరువా తాలం పగులగొట్టినట్లు తెలిపారు. బీరువాలో నాలుగు తులాల బంగారం చోరికి గురైనట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగినట్లు తెలిపారు. అక్కడికి చేరుకున్న ఎస్ఐ తిరుపతి ఇంటి పరిసరాలను పరిశీలించి క్లూస్ టీమ్ వస్తుందని అనంతరం పూర్తి విచారణ చేపడుతామని తెలిపారు.

పరకాల వార్త

# దేశ ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆదరిస్తారు

## -బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను

**పరకాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



దేశ ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర తలసరి ఆదాయం రెండింతలు పెరిగిందన్నారు. ఇక్కడ అమలవుతున్న సంక్షేమ పథకాలు, దేశంలో అమలవుతున్నాయన్న నమ్మకంతో దేశ ప్రజలు టిఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో.... అన్ని రాష్ట్రాలు అదేరీతిగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాలక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, కేసిఆర్ కిట్టు వంటి ఎన్నో పథకాలు దేశవ్యాప్తంగా అమలు కానున్నాయి. దశాబ్దాలుగా వెనుకబడిన భారతదేశం సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా దేశ ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ సునామీని సృష్టిస్తుందని, దేశవ్యాప్తంగా ప్రజల ప్రయోజనాలను కాపాడాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ స్థాపించిన బీఆర్ఎస్ దేశంలో సునామీ సృష్టించనుందన్నారు. తక్కువ సమయంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఇక నుంచి దేశ రాజకీయాల్లో ప్రశంసలు అందుకోనున్నారన్నారు.

# భక్తి శ్రద్ధలతో ప్రవక్త పుట్టిన రోజు

**పరకాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఆదివారం ముస్లిం యువకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మందికి ఈద్గా మసీదు సమీపంలో పాయసం పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం నుంచి ముస్లిం యువకులు పాయసం తయారీకి పూనుకున్నారు. జోహార్ నమాస్ అనంతరం ప్రత్యేక ప్రార్థన చేసి పాయసం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముఖినా ఫాతిమాహమీద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చేసిన విధంగా ప్రతి ఒక్కరు శాంతియుతంగా సోదరభావంతో మెలగాలని ఆదేవిధంగా తోటి వారికి సహాయం అందించే విధంగా ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత భాగం పేదవారికి అందించాలని తెలిపారు. ప్రతిఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర మంతా పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుడు అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు అజీజుద్దీన్, యాకుబ్, అఫ్జల్, బియాబానీ, ఖాసీం, కలీం, సమీర్, అఫ్రోజ్, లతీఫ్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ఓదెల, ప్రభాత వార్త:**

టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పెద్దపల్లిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా కేంద్రమైన పెద్దపల్లి తదితర ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ పెద్దపల్లి నుండి కూనారం వెళ్ళే రోడ్డు మార్గాన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కావాలని గత కొన్ని ఏళ్ళ నుండి ఎదురుచూస్తున్నటువంటి కోరిక మన పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మధుకర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన మహోత్సవం, బహిరంగ సభ మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

# బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే

**పరకాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



పరకాల మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ సీనియర్ నేత మొలుగూరి బిక్షపతి బిజెపిలో చేరారు. ఆదివారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్, ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నియోజకవర్గ ఇంఛార్జి పెసరు విజయచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిక్షపతికి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు బిజెపికి పెరుగుతున్న క్రేజ్‌ను చూసి సీఎం కేసిఆర్ వణుకు పట్టుకుందని, వచ్చేది బిజెపి సర్కారేనని, బిజెపిని గద్దెనెక్కించడానికి ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చేశారని అన్నారు. పాలన నుంచి కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పుడెప్పుడు గద్దె దింపాలా అ ని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంతోనే తెలంగాణ వచ్చిందని చెబుతూ సీఎం కేసిఆర్ దళితులను మోసం చేశారని విమర్శించారు. ఓట్ల కోసమే కేసిఆర్ హామీలు ఇచ్చిందని రాష్ట్రంలో కల్వకుంట్ల పాలన పోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డా.సిరంగి సంతోష్‌కుమార్, దేవ్ సాంబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ఇంఛార్జి మేకల రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నిరంజన్, కుక్కల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రేపల్లె జయశ్రీ 11వ వర్ధంతి

**పర్వతగిరి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



శారద ఫంక్షన్ హాల్ పెద్దమ్మగడ్డ లో ఆదివారం జరిగిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ తల్లి రేపల్లె జయశ్రీ 11వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి వర్ధరాజేశ్వర్ రావు, 54 డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కొడిపాక గణేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బిర్రు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, రంజిత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**రాయపర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు.మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద 70 క్వింటాలు పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదు చేసునట్లు స్థానిక ఎస్ఐ బండారు రాజు తెలిపారు.వీటి విలువ సుమారు 35000 రూపాయలు ఉంటాయని నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి బైరినేని రాము ఉదారత

**తంగళపల్లి, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన బొలుగం రాము చికిత్స కోసం తనవతు సహాయంగా ఎంపిటిసి బైరినేని రాము పదివేల రూపాయలను ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాముకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ టేకు కలప స్వాధీనం

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం ఓబులాపూర్‌లో అక్రమ కలపను అటవీ శాఖ అధికారులు పట్టు కున్నారు. గ్రామంలోని విఎస్ఎస్ పరిధిలో పాటు ఆనుకున్న కొంత పట్టా భూమిలో కలప దుంగలు నిల్వ ఉన్నట్లు సమా చారాన్ని తెలుసుకున్న అధికా రులు వాటిని స్వాధీన పరుచు కున్నారు. ఒకప్పుడు రాష్ట్రంలోనే ఓబులాపూర్ గ్రామ విఎస్ఎస్‌లో ప్రథమ స్థానం గుర్తింపు లభించగా ఈ అటవీ ప్రాంతంలో కొందరు టేకు చెట్లపై కన్నేసి దొంగ చాటుగా నరికి రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా అడవి విస్తీర్ణం ఎక్కువ ఉండడంతో పాటు అక్రమార్కులు పథకం ప్రకారం టేకు చెట్లు నరికివేసి వాటి దుంగలను రవాణా చేసేందుకు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే రంగంలోకి దిగి అటవీ ప్రాంతంతో పాటు ప్రైవేటు భూములను పరిశీలించి అక్కడ నిలువ ఉన్న టేకు దుంగలను ఒలాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రత్న ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కాగా ఈ నిల్వలకు పాల్పడిన వారిపై విచారణ జరుపుతున్నట్లు సెక్షన్ అధికారి రత్న తెలిపారు. కాగా అటవీ అధికారులు రెండు ప్రాంతాలలో సుమారు 50 వరకు టేకు దుంగలను స్వాధీన పరుచుకున్నారు.

# మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల నూతన పద్మశాలి సంఘ కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా ఆదివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘ ఆవరణలో తిమ్మాపూర్ మండల పద్మశాలి సంఘం కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గానికి మల్లాపూర్ పద్మశాలి సంఘ సభ్యులు ఈ రోజు ఘనంగా వారికి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు బుధారపు శ్రీనివాస్, అఖిల భారత పద్మశాలి పురోహితుల సంఘం నుండి చిలుక నరసప్ప, మండల అధ్యక్షులు గూడూరు రమేష్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులం అనేది అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పద్మశాలీలలో నిరుపేదలుగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కానీ ఎగ్జామినేషన్ ఫీజులు గాని కళాశాల అడ్మిషన్లతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు సంఘం తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గూడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి కోమటి ఋషికేశ్, ఉపాధ్యక్షులు మామిడాల రమేశ్, దేవసాని సంపత్, బైరి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ అడిచెర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సకినాల సత్తయ్య, పడాల రాజశేఖర్, వాసం సంతోష్, గుంటుకు కనకయ్య, గౌరవ అధ్యక్షులు జక్కని రవీందర్ లను సన్మానించడం జరిగింది.

## కేయూ స్టూడెంట్ వెల్ఫేర్‌సెంటర్ నూతన డైరెక్టర్‌గా ఆచార్య కనకరత్నం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9, ప్రభాతవార్త:





కేయూ స్టూడెంట్ వెల్ఫేర్‌సెంటర్ నూతన డైరెక్టర్‌గా చరిత్ర విభాగ ఆచార్య కనకరత్నంను నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య కనకరత్నంను అభినందించారు.

**- ఆర్‌టీఐ, లీగల్‌సెల్‌లైసన్ కం ఇన్‌చార్జిగా ఆచార్య ఎం.శ్రీనివాస్..:**

కేయూ ఆర్‌టీఐ లీగల్‌సెల్ లైసెన్‌కం ఇన్‌చార్జిగా న్యాయశాస్త్ర విభగ సహా ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీనివాస్‌ను నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులుజారీచేశారు. ప్రస్తుత విశ్వవిద్యాలయ ఆర్‌టీఐ, లీగల్‌సెల్ లైసన్ కం ఇన్‌చార్జి డాక్ట ర్ వై.పద్మజరాణి పదవి కాలం పూర్తికావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా బోధనేతర సిబ్బందిప రిశోధకులు, విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్‌ను అభినందించారు.

**- కేయూ ఆర్ట్స్అండ్ సైన్స్ విభాగాల రీసెర్చ్ డెవలప్‌మెంట్‌సెల్ డైరెక్టర్‌గా ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి..:**

కేయూ ఆర్ట్స్అండ్ సైన్స్ విభాగాల రీసెర్చ్ డెవలప్‌మెంట్‌సెల్ డైరెక్టర్‌గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డిని నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వాసుదేవరెడ్డిని అభినందించారు.

## రామాయణం గొప్ప మహాకావ్యం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9, ప్రభాతవార్త:



రామాయణం గొప్ప మహాకావ్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఆదివారం రిజిస్ట్రార్ ఆచార్యా బి.వెంకట్రామరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ ఋషి పరంపర గొప్పదని, కులం, మతం, లింగం, విద్యార్హత తేడా లేకుండా సమాజం ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ నేటి భారత సమాజానికి రామాయణం గొప్ప ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య కె.రాజిరెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, డాక్టర్ రణదీర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.జ్యోతి, ఎస్.నరసింహచారి, శ్రీనివాసరావు, కోలాశంకర్, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం మహాకవి, వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలికోట సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడం వల్ల అధికారికంగా చేసే జయంతి వేడుకలను బహిష్కరిస్తూ వాల్మీకి జయంతి ఉత్స వాలను వాల్మీకి కుటుంబ సభ్యులమైన మేమే జరుపుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి వాల్మీకిలను గుర్తించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వుజ్జతులు అంజయ్య, రాసూరి నర్సా రెడ్డి, ఉజ్జతుల మహేష్, నర్రా గంగాధర్, కంసాని లింగం, బొమ్మెన రాజలింగం, బండి గంగాధర్, తక్కల గంగారెడ్డి, వేల్పుల చంద్రయ్య, ఎండపెల్లి నర్స య్య, ఎండపెల్లి శ్రీనివాస్, బండి సురేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ జోన్‌చైర్‌పర్సన్‌గా వల్లాల పృథ్వీరాజ్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9, ప్రభాతవార్త:



వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ రీజియన్ 2 ఉత్తమ జోన్‌చైర్‌పర్స న్‌గా డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్‌ను ఎంపికచేస్తున్నట్లు సంస్థ ప్రతినిదులు రేసుకుంట్ల శ్రీనివాస్,తోట వైద్యనాథ్ తెలియచేశారు. ఆదివారం ఆర్యవైశ్యసత్రంలో జరిగిన రీజినల్ కాన్ఫరెన్స్ లో ఆయనకు ఈ అవార్డును ప్రధానం చేశారు. శిక్షణ కార్యక్రమాలు, ప్రేరణాత్మక సమావేశాలు, సభ్యులు ఐక్యత, విద్యార్థులు వికలాంగులు, ఇతర వర్గాలకుసహకరించడంలో క్లబ్‌లను మోటీవేట్ చేసినందుకు 2022సంవత్స రానికి రీజియన్ 2లో ఇస్తున్నట్లు తోట వైద్యనాథ్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం క్లబ్‌సభ్యులు డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్‌ను శాలువ, జ్ఞాపికతో అభినందించారు.

## పలుకుటుంబాలకు కీర్తిరెడ్డి పరామర్శ

శాయంపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి ఆదివారం శాయంపేట మండలంలో పర్యటించారు. మండలంలోని ఇటీవల మరణించిన వనం లక్ష్మీ, చల్లా రమేష్, వినుకొండ ఉపేంద్రచారి, పత్తిపాక గ్రామంలో కూనుమల్ల శంకర్, చిట్టిరెడ్డి విజయలక్ష్మీ, ప్రగతిసింగారం గ్రామంలో పెద్దిరెడ్డి కమలమ్మ, పెద్దకొడెపాకలో రేణుగుంట భాగ్య, రేణుగుంట్ల సారక్క, గోవిందాపూర్‌లో గోకుల్ లక్ష్మీ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెవెంట మండల నాయకులు గడ్డంరమేష్, రాజు, రాకేష్‌రెడ్డి, విద్యాసాగర్, సుమన్, మల్లారెడ్డి, రమణారెడ్డి,సురేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం నర్సి ంగాపూర్ గ్రామంలో కాచిగూడ మున్నూరుకాపు వసతి గృహం ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు విద్యార్థులకు ఆదివారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు ఉన్నత విద్య ఎంతో అవసరమని చదువుకున్న వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఆర్థికంగా వెనుకబడి చదువును కొనసాగించలేని విద్యార్థుల కోసం కాచిగూడ మున్నూరుకాపు వసతి గృహం ట్రస్టు వారు హాస్టల్ వసతి కల్పించి ఉచిత పుస్తకాలను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్నూరుకాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వారాల దేవయ్య, సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, మున్నూరు కాపు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి నరేష్, మండల అధ్యక్షులు రంజిత్, నర్సి ంగాపూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నక్క గంగాధర్, సంఘం సభ్యులు మరాటి మల్లిక్, రాకేష్, రాము, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




## తెరాస జిల్లానాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

నర్మెట, అక్టోబరు 9, ప్రభాతవార్త:



నర్మెట మండలం టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్దిరాజిరెడ్డి తండ్రి సంజీవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. ఆదివారం దశదిన కర్మ సందర్భంగా ప్రముఖులు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్స ంపేట ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బోడకుంటి వెంకటేశ్వర్లు, నాగపురి రాజలింగం, భువనగిరి పార్లమెంట్ మాజీ ఎంపీ బూర నర్స య్యగౌడ్, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, జనగామ నియోజకవర్గ నాయకులు వివిధ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పరామర్శించిన వారిలోఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

### - జడ్పీ చైర్మన్‌ను కలసిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటికి పరిష్కార మార్గం చూపేవిధంగా కృషి చేయాలని ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం నాయుకులు జడ్పీ చైర్మన్ పుట్ట మదును కోరారు. ఆదివారం ఆయన నివాసంలో ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలసి సమస్యలను వివరించారు. జిల్లాలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉండే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ పాఠశాలల్లోసర్వీస్ పర్స న్ నియామాకం చేయాలని, అదేవిధంగా ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఓటు హక్కు కల్పించేవిధంగా చూడాలని వారు కోరారు. వీటిపైన జడ్పీచైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానని ఆయన జడ్పీ చైర్మన్ తెలిపినట్లు వారు తెలిపారు.తమ సమస యలపైన స్పందించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రాజేందర్, నాయకులు జలపతిరెడ్డి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి శివకృష్ణ మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితం కాగా ఆర్థిక ఇబ్బందులు, మెరుగైన వైద్యం కోసం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న దుబాయ్ అద్నాన్ కార్ వాషింగ్ ఉద్యోగులు 10 వేల రూపాయలను వాషింగ్ కంపెనీ అధినేత బొల్లి కుమార్, గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఎంపిటిసి పులి రేణుక సత్యం, మాజీ సర్పంచి గొట్టె ప్రభాకర్ చేతుల మీదుగా ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం చేసిన అద్నాన్ కార్ వాషింగ్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎండీ అజీమ్, గ్రామస్తులు దారం చంద్రం, మర్రి కిష్టయ్య, మోతె పెద్ద బాబు, దెబ్బటి వెంకటేష్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేటలో వాల్మీకిబోయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నర్సంపేట మండల బాధ్యులు బొంతల రవి, మండల యాకయ్య, బోగిరాజు, గుజ్జుల మల్లికార్జున్, గుజ్జుల శివ, మండల సాంబయ్య రఘు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడిచేసిన సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలి: కొండేటి శ్రీధర్

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం గుల్లపాడు గ్రామానికి చెందిన తాటికాయల సూరయ్యను గ్రామ సర్పంచ్ కుదురు కట్టయ్య కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా కొట్టడంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితున్ని ఆదివారం వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పరామర్శించారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులంపేరుతో దూషించడమే గాక, విచక్షణరహితంగా కొట్టడం చాల హేయమైన చర్య అని వెంటనే సర్పంచ్‌ను ప్రభుత్వ విధుల నుండి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండంలోని జల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం పంపిణి చేపట్టారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మంచాల సుధాకర్, మంచాల మధు తల్లి అయినటువంటి మంచాల లక్ష్మి ప్రథమవర్ధంతి సందర్భంగా స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు బాలునాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు అంబాల రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, వీరభద్రు, గాదె కర్ణాకర్, బోడ కిషన్, బెల్లి రాజు, బాబు, భూక్య సంతోష్, భద్రు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక కబ్జా చేసిన అధికార పార్టీ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



పట్టణంలోని వడ్డె కాలని సర్వాపురంకు చెందిన స్మశాన వాటిక కబ్జాకు గురైందని ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి కాంగ్రెస్ పార్టీ 4వవార్డు ఇంఛార్జి ఆలకుంట నాగులు ఆధ్వర్యంలో కబ్జాకుగురైన స్మశానవాటికను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాల బాధితులతో ఆదివారం సందర్శించారు. ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్మశాన వాటికను సందర్శించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో వడ్డెర కాలని సర్వాపురంకు చెందిన గత 80 నుంచి 100 ఏళ్ల పూర్వం నుంచి ఉన్న స్మశాన వాటిక స్థలం కొందరు వ్యక్తుల వల్ల కబ్జాకు గురవుతుందన్నారు. వార్డుకు సంబంధించిన అన్ని కుల సంఘాలకు బాధ్యుల ఆరోపణలు నిజమేనని కావాలనే కొందరు అధికార పార్టీ వ్యక్తులు భూముల విలువ పెరిగిందని దూరదృష్టితో స్మశాన వాటికను రియల్‌ఎస్టేట్ దందాగా మార్చుకొని విక్రయిస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్, అధికారులు చొరవ తీసుకొని వెంటనే కబ్జాదారులను గుర్తించి స్థలాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమ ఆర్, ములుకల వినోద సాంబయ్య, కిసాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి తదితరులు ఉన్నారు.

## నేటి యువతకు చెగువేరా ఆదర్శం కావాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పోరాట పంథాను ఎంచుకొని ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన చెగువేరాను ఆదర్శంగా తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ప్రపంచ విప్లవకారుడు చెగువేరా 55వ వర్ధంతి వేడుకలను స్మరించుకున్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో రమేష్ మాట్లాడుతూ చెగువేరా ప్రపంచంలో అగ్ర రాజ్యాలను గడగడ లాడించారన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చీకటి రాజ్యంలో వెలుగులు నింపాడన్నారు. కేవలం విప్లవకారుడే కాకుండా చెగువేరా ఒక డాక్టర్‌గా, రచయితగా, రాజకీయ నాయకుడిగా ఎదిగాడన్నారు. అలాంటి మహోన్నతవ్యక్తి ఆశయసాధన కోసం పాటుపడాలన్నారు.

## వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. వీఆర్‌ఏల నిరవదిక సమ్మె ఆదివారం నాటికి 77వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 77 రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే నెరవేర్చాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. చాలి చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా మన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. గ్రామంలో రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమ్మెలో పర్లపల్లి రవీందర్, సుద్దపల్లి రాజు, కుమారస్వామి, సదానందం, మురళి, రమేష్, గైనాగరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఆసుపత్రిలో పండ్లుపంపిణి చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా ఆదివారం నర్సంపేట పట్టణంలోని సివిల్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముస్లింమతపెద్దలతో కలిసి పండ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగాఉన్నముస్లింమైనార్టీ సోదరులు మహ్మద్‌ప్రవక్త బోధనలు అనుసారంగా పవిత్రమైన జీవితాన్ని గడుపుతూ ప్రపంచ శాంతికి స్నేహభావంతో కలిసి జీవించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని కిషన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణఅధ్యక్షులు, హాస్పిటల్ సూపరిండెంట్ క్లస్టర్‌బాధ్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, మతపెద్దలు పాల్గొన్నారు.

## మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల నూతన పద్మశాలి సంఘ కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా ఆదివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘ ఆవరణలో తిమ్మాపూర్ మండల పద్మశాలి సంఘం కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గానికి మల్లాపూర్ పద్మశాలి సంఘ సభ్యులు ఈ రోజు ఘనంగా వారికి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు బుధారపు శ్రీనివాస్, అఖిల భారత పద్మశాలి పురోహితుల సంఘం నుండి చిలుక నరసప్ప, మండల అధ్యక్షులు గూడూరు రమేష్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులం అనేది అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పద్మశాలీలలో నిరుపేదలుగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కానీ ఎగ్జామినేషన్ ఫీజులు గాని కళాశాల అడ్మిషన్లతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు సంఘం తోడ్పడుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గత పద్మశాలి కుల బాంధవులు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం జిల్లా నుండి వచ్చిన ముఖ్య అతిథులతో పాటు తిమ్మాపూర్ మండల కార్యవర్గానికి మల్లాపూర్ గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గూడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి కోమటి ఋషికేశ్, ఉపాధ్యక్షులు మామిడాల రమేశ్, దేవుసాని సంపత్, బైరి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ అడిచెర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు సకినాల సత్తయ్య, పడాల రాజశేఖర్, వాసం సంతోష్, గుంటుకు కనకయ్య, గౌరవ అధ్యక్షులు జక్కని రవీందర్‌లను సన్మానించడం జరిగింది.

## పద్మనగర్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముడారి పోచయ్య వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అవసరమైన జీవిత సూత్రాలను రామాయణం ద్వారా బోధించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడారి పోచయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

### శాంతి ర్యాలి

*ఏటూరు నాగారం, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):* మండల కేంద్రంలో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. 'ఈద్ మిలాదున్నబీ'సందర్భంగా జమ మజీద్‌లో శనివారం రాత్రి ప్రవక్త జీవిత చరిత్ర మరియు 'దరుద్ మిలాద్' పఠించారు. అనంతరం ఆదివారం ఉదయం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ మజీద్ కమిటీ అధ్యక్షులు వలీబాబా, ఉపాధ్యక్షులు అజ్మత్ ఖాన్, హఫీజ్ అబ్దుల్ రెహమాన్, ముజీద్‌ఖాన్, హజహర్, సోహెల్, ఖలీల్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*ములుగు టౌన్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త*

మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన అరిమిండ్ల దేవేందర్ ఇటీవల మృతి చెందగా డైనమిక్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.పేద కుటుంబంలో ఉన్న వారి ఆర్థిక పరిస్థితిని ఆలోచించి ప్రభుత్వం వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అంద జేయాలని డైనమిక్ యూత్ కమిటీ ప్రెసిడెంట్ కట్కూరి జైపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కనకం రంజిత్, సభ్యులు ప్రసాద్, శివాజీ వినయ్, దినేష్, కవ్వంపల్లి శ్రీకాంత్, ధర్మరక్షక్ ప్రదీప్, చింటు, కిరణ్, మధుకర్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం నేడు కలెక్టర్‌కు వినతి

*ములుగు టౌన్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త*

ధీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ నేడు జర్నలిస్టుల డే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూధన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చంటూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన విషయాన్ని గుర్తు చేశారు.గత 35 ఏళ్లుగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేముందు ఈ నెల 10న డిమాండ్స్ డే చేపట్టినట్లు



తెలిపారు.కలెక్టరేట్ ముందు శాంతియుత ప్రదర్శనలు చేయాలని, ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొ నాలని పిలుపునిచ్చారు.

## ఏఐటీయూసీ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

*ములుగు టౌన్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త*

ఈ నెల 23 న ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి కాలేజీలో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవిందర్ పిలుపునిచ్చారు. వెంకటాపూర్ మండలంలో బండి నరసయ్య అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో మండల నూతన కమిటీగా గాలి సమ్మయ్య, కొక్కుల రాజేందర్, గుగ్రం రమేష్, రొక్కల రాజబాబు, కొక్కుల గోపి, బొమ్మెడ రాజు, జనగాం శోభ చీకుర్తి ప్రమీల ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహా సభలకు అన్నిరంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



## ఏఐటీయూసీ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

*ములుగు టౌన్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త*

ఈ నెల 23 న ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి కాలేజీలో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవిందర్ పిలుపునిచ్చారు. వెంకటాపూర్ మండలంలో బండి నరసయ్య అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో మండల నూతన కమిటీగా గాలి సమ్మయ్య, కొక్కుల రాజేందర్, గుగ్రం రమేష్, రొక్కల రాజబాబు, కొక్కుల గోపి, బొమ్మెడ రాజు, జనగాం శోభ చీకుర్తి ప్రమీల ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహా సభలకు అన్నిరంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా కాన్సీరాం వర్ధంతి

*ములుగు టౌన్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త*

ములుగు జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొట్ల కార్తిక్ అధ్యక్షతన బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం 16వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి



డాక్టర్ మొగుళ్ల భద్రయ్య హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతీరావు పూలె దంపతులు, బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షీరాం మహనీయుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ బిఎస్పీ అని అన్నారు.విశిష్ట అతిథులుగా ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి మాట్లాడుతూ బహుజనులందరికి న్యాయమైన సుపరిపాలన బిఎస్పీతోనే సాధ్యమవుతుందని అన్నారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వంలో కాన్షీరాం ఆశయ సాధనకు కుల మత వర్గ రాజకీయ పార్టీల కతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ శనిగరపు నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అన్న మోహన్‌కుమార్, బిఎస్పీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి కొట్టెపాక శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పసులాది ముఖేష్, జిల్లా నాయకులు వాసంపల్లి రమేష్, ఒరుగంటి నవీన్, దిగిన సమ్మయ్య, ములుగు మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, ములుగు మండల కన్వీనర్ జన్ను శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వేల్పుగొండ రఘువీర్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఆ నలుగురి ఔదార్యం

### ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్ వాచ్ మెన్ మృతి

### రూ.2 లక్షలు అందజేసిన యాజమాన్యం

*వెంకటాపూర్, అక్టోబర్ 9, (ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ సమీపాన ఉన్న ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం తమ దాతృత్వం చాటుకున్నారు. తమ రైస్ మిల్లులో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న చెల్పూరి రాముల్లు (62) గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. రైస్ మిల్లులో గత మూడు సంవత్సరాలుగా నమ్మకంగా, వినయంగా పనిచేసిన రాముల్లు మృతి చెందడంతో మిల్లు యాజమాన్యం ఆవేదన చెందారు. మృతుడు రాముల్లుకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీనితో స్పందించిన ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు నలుగురు మృతుడి కుటుంబానికి రూ. 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రూ. 50 వేలు చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా మిల్లు యజమానులు ఈదునూరి వెంకటపాపి రెడ్డి, కాట్రగడ్డ సతీష్ కుమార్, కాట్రగడ్డ సుధీర్ కుమార్, రేపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## వాసవి క్లబ్ గెలాక్సీ జనగామకు అవార్డుల వెల్లువ

*జనగామ, అక్టోబరు 9, (ప్రభాతవార్త):*

వాసవి క్లబ్ గెలాక్సీ జనగామకు రాజపద్మోత్స వంలో అవార్డులు రావడం



అభినందనీయమని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గందెవేణు, కాసాల సంతోష్‌కుమార్ తెలిపారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ కాన్ఫరెన్స్ అధ్యక్షత వహించిన రీజియన్ చైర్మన్ రాయకంటి రాజేశ్వర్‌రావు రాజ పద్మోత్సవం తాజ్‌మహల్ హోటల్ సికింద్రబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వాసవిక్లబ్ గెలాక్సీ జనగామ వారు గత సంవత్సరం నుంచి నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తించి క్లబ్‌కు అవార్డుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందె వేణు, కార్యదర్శి కాసాల సంతోష్‌కుమార్, ట్రెజరర్ ఐత శ్రీకాంత్, వైస్‌ప్రెసిడెంట్ నేరెళ్లపద్మనాభంలకు వాసవి క్లబ్ గెలాక్సీ జనగామ అవార్డులను అందించారు.

## మునుగోడులో టీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

*రఘునాథపల్లి, అక్టోబరు 9, (ప్రభాతవార్త):*

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి అత్యధిక



మెజార్టీతో గెలుపు ఖాయమని టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలం నామపురం గ్రామంలో నాయకులు ఇంటింటికి వెళ్లి తెరాస అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మడ్లపల్లి సునితరాధాకృష్ణ,దొనికల రమాదేవి, తాటికొండ వెంకటేశ్వర్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా క్రిష్ణయ్య నియామకం పట్ల హర్షం

*కమాన్‌పూర్, (ప్రభాతవార్త.*

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బిసి వర్గాల మార్గదర్శకుడు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజయ్య సభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్యకు కేంద్ర ఆర్థిక ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాజ్యసభ సభ్యునిగా ఎగువ సభలో తన గళాన్ని వినిపించి బిసిలు రాజ్యాధికార దిశలో చేస్తున్న క్రిష్ణయ్య సేవలు మరువలేనివని ప్రసాద్ అన్నారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని, జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వంపై జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రిష్ణయ్య ద్వారా ఒత్తిడి పెంచుతున్నట్లు ప్రసాద్ తెలిపారు.

# వసతులు లేకున్నా అనుమతులు

## పటేల్‌నగర్‌లో తట్టు ప్రాంతంలో వెంచర్



**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

పట్టణంలోని అంగడిఏరియా మాధన్నపేట పెద్ద కాల్వ ఆయకట్టు పటేల్‌నగర్ లోతట్టు ప్రాంతంలో వెంచర్‌ను ప్రారంభించారు. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు సుమారు రెండు ఎకరాల స్థలాన్నిప్లాట్లుగా చేసి విక్రయించడానికి మున్సిపల్ అనుమతులు తీసుకున్నారు. కాని ఈ ప్రాంతం నర్సంపేట పట్టణానికి ఆనుకొని లోతట్టులో ఉంటుంది. ఇదేకాకుండా వెంచర్‌కు మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. వెంచర్లో సరైన విద్యుత్ సౌకర్యం, రోడ్లు, డ్రైనేజి సౌకర్యాలు ఉండాల్సి ఉంది. కాని ఇవేమి పూర్తికాకుండానే మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వడం పాలకవర్గం ఆమోదించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అని పలువురు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా ఈ వెంచర్‌కు పోవడానికి మాదన్నపేట పెద్ద కాల్వను రహదారిగా మార్చి అక్రమంగా వాడుకుంటున్నారు. సుమారు 40 ఫీట్ల కాల్వ కట్ట సైతం ఆక్రమణలకు గురవుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ప్రాంతం కాల్వ కట్టకు దిగువన ఉండటం వల్ల ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసే వారు భవిష్యత్‌లో ఇల్లు కట్టుకోవాలంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుంది. అదేవిధంగా మున్సిపల్ పాలకవర్గం సైతం లోతట్టు ప్రాంతాన్ని ఎత్తు చేయడానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఏమాత్రం భవిష్యత్‌ను ఆలోచించకుండా ఇష్టం విచ్చనట్లు అనుమతులు ఇవ్వడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాదన్నపేట చెరువుకు ఏదైనా ప్రమాధం జరిగితే నర్సంపేట శివారులోని కాల్వకట్ల ఆనుకొని ఉన్న ప్రాంతమంతా జలమయం అవుతుంది. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికి అధికారులు ఎడా పెడా అనుమతులు ఇవ్వడం సరికాదనిపిస్తుంది. రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ధనార్జనే ద్యేయంగా ఎక్కడ పడితే అక్కడ ఇష్టం వచ్చినట్లు వెంచర్లు చేయడం అధికారులను మచ్చిక చేసుకొని అనుమతులు పొందడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎలాంటి స్థలంలో వెంచర్ చేస్తే అనుమతులు ఇవ్వాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా మెంబర్‌గా జగన్

**ఎల్కతుర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మండల ప్రెస్ క్లబ్ నుంచి హన్మకొండ జిల్లా ప్రెస్ క్లబ్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు ఎన్నికలు జరగగా జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి ఎన్నిక కాగా ఉపాధ్యక్షులు అంజన్‌రావు (వార్త) ఎల్కతుర్తి మండలానికి చెందిన జర్నలిస్ట్ ఎర్రల్లో జగన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండల జర్నలిస్టులకు న్యాయం చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాతూరి కిష్టయ్య, రాజు, అశోక్, దేవేందర్ రావు, మహేష్, మహేందర్ రెడ్డి, భాస్కర్, శ్యాం, తదితరులున్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం



**ఏటూరు నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని చైతన్య యూత్ ఆధ్వర్యంలో కీ॥ శే ॥ రాందేని సత్యం జ్ఞాపకార్థం నిర్వహించగా, ఈ టోర్నమెంట్‌లో 36 టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో వెంకటాపూర్ ( నూగూరు)కు చెందిన టీమ్ ప్రథమ బహుమతిని గెలుపొందగా విజేతలకు రూ. 20 నగదు, మెమోంటోను ఆదివారం జరిగిన క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎస్ఐ రమేష్‌లు పాల్గొని అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన రియాజ్ టీమ్‌కు రూ.10 వేలు నగదు, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, చిట మట రఘు, ఖాజా పాషా, శివుడు, కాళ్ల రామకృష్ణ, గౌష్ పాషా, శ్రావణ్, క్రిష్ కుమార్, నార ప్రశాంత్, అనీల్ తదిరులు పాల్గొన్నారు.

# వసీం ఆధ్వర్యంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలు

## పాల్గొన్న మాజీ మంత్రి కొండా సురేఖ



**పోచమ్మ మైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని పోచమ్మమైదానం జంక్షన్ వద్ద మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ పండగ ఉత్సవాలకు కొండా దంపతుల వీరాభిమాని, కాంగ్రెస్ నాయకులు ఎస్‌డీ వసీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొండా సురేఖ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేఖ పోచమ్మమైదానం నుంచి కాంగ్రెస్ ముఖ్యనాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి మండిబజార్‌లోని దర్గాలో ముస్లీం మత పెద్దలతోకలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కల్మషాలు లేకుండా ఐకమతనయంతో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిసూనత పండగలు జరుపుకోవడం తెలంగాణ ప్రజలకే సాధ్యమని ఇలాంటి మన ఐక్యతను చాటుతూ మందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు,మైనార్టీ నాయకులు, జిఆల్ల కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్, రేణుకుంట్ల శివకుమార్, సిద్దాం రాము, యువ నేత బత్తుల వినోద్ కుమార్, స్వామి,ముస్లీం సోదరులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శరత్కాల మహోత్సవాలలో పాల్గొన్న మంత్రి

**కొడకండ్ల, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

యోగలింగేశ్వర సహిత రాజరాజేశ్వరి ఆలయంలో జరుగుతున్న శరత్కాల మహోత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివారం చివరి రోజు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ధరావత్‌జ్యోతి రవీంద్ర గాంధీనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మండలరైతుబంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందె యాకయ్య, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, మేటి సోమరాములు, కుందూరు అమరేందర్‌రెడ్డి, పాలెపునరేష్, ఎల్లప్ప, వెంకట్‌నారాయణ, సతీష్, రామస్వామి, మంగ్యానాయక్, తండారమేష్ పాల్గొన్నారు.



# శివాలయంలో గుప్త నిధుల కోసం భారీగా తవ్వకాలు

**సంగెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లాలోనే కలకలం రేపే గుప్త నిధుల తవ్వకాల ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో శివాలయం లక్ష్మీనసింహ స్వామి, ఆలయములు కలవు, ఈ ఆలయాలు క్రీస్తు శకం 12వందల సంవత్సరాల ప్రతాపరుద్రుని కాకతీయుల కాలం నాటి దేవాలయముల నిర్మాణం జరిగినట్లు చరిత్ర ఆనవాళ్ల చెపుతున్నాయి. ఈ దేవాలయాల ప్రాంగణంలో ఆంజనేయస్వామి, గరత్మంతుడు విఘ్నేశ్వరుడు అత్యంత సుందరీకరణమైన నంది విగ్రహములు దేవాలయ ప్రాంగణంలో కనువిందు చేస్తాయి. ఇక్కడ దేవాలయంలోని ఆంజనేయ స్వామి శివలింగ రూపంలో ఉన్న శివుడు ఎంతో మహిమాన్వితులు గల దేవుల్లు అని భక్తులు విశ్వసిస్తున్నారు. కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ప్రతి సోమవారం శనివారం భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. ఇదిలా ఉంటే ఎస్ఆర్ఎస్‌పీ కాకతీయ మేన్ కెనాళ్ ఈ దేవాలయ ప్రాంగణంలో నుంచి పోవడంతో ఆనాటి కాంట్రాక్టర్ రజాక్ అండ్‌కంపెనీ కెనాల్ తవ్వకం ప్రారంభించగా కొద్దిరోజులకు దేవాలయ ప్రాంగణ ఆవరణలో తవ్వుతుండగా అతి భారీగా గంగాళముతో కూడిన కాకతీయుల నాటి నిధులు బయటపడ్డాయని ప్రచారం కావడంతో ఆ నిధి రాత్రికి రాత్రే తరళించినట్లు తెలిసింది. దీనిపైగ్రామస్థులు వెళ్లిచూడగా దొరికిన నిధులు ఆనవాళ్లు, కనిపించాయని ఈ సంఘటనతో కాంట్రాక్టర్ పనిన మధ్యలోనే విరమించుకుని ఉడాయించినట్లు స్థానికులు తెలిపారు. నాటి నుంచి గుప్తనిధుల కోసం, ఇతర జిల్లాల స్థానిక జిల్లా నుంచి దుండగులు వచ్చి దేవాలయ ప్రాంగణంలోని విగ్రహాలను గర్భ గుడి లోపల విగ్రహాలను తొలగించి ధ్వసం చేసి త్రవ్వకాలు జరపుతూ నిధులు దొంగలించుకపోయారు. నిదులు త్రవ్వినపుడల్లా పోలీస్‌వారికి ఫిర్యాదు చేస్తున్నారు. వారు వచ్చి పరిశీలించి వెళ్తున్నారు. ఆనాడు సీసీ కెమెరాలు లేకపోవడంతో దుండగులను పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా ఉండేది, తరుచుగా ఇలా జరుగుతూనే ఉందని స్థానిక ప్రజా ప్రతినిధులు అంటున్నారు. మరళ నిధులు త్రవ్వకాల కోసం ఈ నెల 8న శనివారం అర్థరాత్రి సమయంలో దుండుగులు ఏకంగా జేసీబీతో వచ్చి రెండు దేవాలయాల మధ్యలో ఉండబడిన నాగమయ్య పుట్ట వద్ద కోడిగుడ్లు పాలు కొబ్బరికాయలతో పూజలు నిర్వహించి జేసీబీతో భారీగా త్రవ్వి నిధులు దొరికినట్లు ఆనవాళ్లు కనిపించకుండా కొంత వరకు మట్టిని పూడ్చిపారిపోయారు. తెల్లవారు జామున పొలాల వద్దకు వెళ్తున్న రైతులు చూసి స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు వెళ్లి చూసి జరిగిన ఘటనపై సర్పంచ్ కరజుగుత్త రమాగోపాల్, ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి స్థానిక ఎస్సై దేవేందర్‌కు ఫిర్యాదు చేసినట్లువారు తెలిపారు. దుండగులు వాడిన జేసీబీ ఒక ఆటోతో సహా స్థానిక గ్రామంలో నుంచి వరంగల్ వైపు వెళ్లినట్లు గ్రామంలో అన్నపూర్ణ సెంటర్‌లో ఉన్న సీసీ కెమోరాల ఫుటేజీలో రికార్డులున్నాయని దీనిపై పూర్తిగా పరిశీలన చేస్తే గానీ దుండగులు దొరికే అవకాశాలున్నాయని సర్పంచ్ ఎంపీటీసీ తెలిపారు.









# బీసీల జనాభా గణన దేశవ్యాప్తంగా చేపట్టాలి

## -పోపా డిమాండ్

*ఖిలావరంగల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా బీసీ, జన గణన చేపట్టాలని, డిమాండ్ చేస్తూ దేశ ప్రధాని కోటి ఉత్తరాల కార్యక్రమం సామాజిక వేత్త, డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణా వ్యాప్తంగా ఇటీల ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోపా ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తరాల పోస్టింగ్ కార్యక్రమాన్ని శివానగర్‌లో ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం వరంగల్ ముఖ్య తపాలా కేంద్రం వద్ద ఉత్తరాలను ప్రధాన మంత్రి కార్యాలయానికి పోస్ట్ చేశారు. అనంతరం తెలంగాణ పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల




శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కుల ఘనన వెంటనే చేపట్టాలని దేశంలో రాష్ట్రంలో బీసీలు ఎంత మంది ఉన్నారని లెక్క ఇంతవరకు అంతు పట్టని అంశమని అందుకే దేశ వ్యాప్తంగా కోటి ఉత్తరాల ప్రారంభించినట్లు తెలిపారు. బీసీలకు దమాషా ప్రకారం చట్ట సభల్లో సీట్లు కేటాయించాలని బీసీలకు ప్రాధాన్యత పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, కందకట్ల భాస్కర్, పెద్దురి పెద్దన్న, కుడికాల సుధాకర్, సదానందు, బూర రమేష్, విజయ్ ముత్యాల, మెరుగు సుభాష్, పాము శ్రీనివాస్, చెన్నూరి రమేష్ మాటేటి అశోక్, సంతోష్, శామంతుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పలు డివిజన్ దర్గాలలో ప్రత్యేకప్రార్థనలు

## -పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్

*పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని మండి బజార్, మట్టేవాడ, రంగశాయిపేట, కరీమాబాద్, ఉర్సు డివిజన్లలో ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా డివిజన్ల వారీగా కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు దర్గాలలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త భూమి పైకి అవతరించిన శుభదినం ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం అని ముస్లీం సోదరులు అందరూ పండగను



ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండి బాజార్‌లో పండగ సందర్భంగా ముస్లింలు దర్గా ప్రతిమతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని స్వయంగా ముస్లీం సోదరులకు, స్థానికులకు ఎమ్మెల్యే నరేందర్ స్వీట్లు, కద్దుఖీర్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలు డివిజన్‌లోని కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, ఎండీ ఫుర్కాన్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పోశాల పద్మస్వామి గౌడ్, భోగి సువర్ణ సురేష్, కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు, ముస్లీం మత పెద్దలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కరాటే ఉపయోగపడుతుంది

## -మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్

*ఖిలావరంగల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

విద్యార్థులలో ఆత్మ స్థైర్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిటీలోని గాంధీ నగర్ అస్సీసీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కిజామి, మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోమార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అండ్ గ్రౌడింస్ సెమీర్‌లో విద్యార్థులకు దరసా హాలీడేస్ గాను ట్రైనింగ్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ నరేష్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ధన్ రాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మ రక్షణకు శరీర ధృడత్వానికి కరాటే శిక్షణ ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కరాటే పోటీలలో గెలిచిన విద్యార్థులకు షీల్డ్‌తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ మున్నా, లీనా, సన్నీ, స్టూడెంట్స్ నిహారిక, పవన్, విశాల్, పూజ, ఇంద్ర అమూల్య తదితరులున్నారు.




# పోలీస్ అధికారులకు సన్మానం

*భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆదివారం భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామక్రిష ణ, ఎస్ఐ స్వప్నలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు దుండ్ర మల్లేష్, దేవర ముత్తు పాల్గోన్నారు.



# ఘణంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*ధర్మసాగర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1982-83 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని వివేకనంద పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా చనిపోయిన సహచర తోటి విద్యార్థినీ విద్యార్థులకు ముందుగా వారి ఆత్మ శాంతి కోసం ఘన నివాళిని సమర్పించి, వారి కుటుంబ వివరాలు వారి వారి స్థితిగతుల మణనం చేసుకున్నారు. అనంతరం ఇలాంటి వారికోసం నెల వారి పొదుపు వంద రూపాయలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనంతరం ఒక్కొక్కరి స్థితి గతులను వివరించుకొని, అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి గుర్తుగా తీపి జ్ఞాపికను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు ప్రసాద్, చల్లా రమణారెడ్డి, నిమ్మ సమ్మిరెడ్డి, సారంగపాణి, కొట్టే చార్లెస్, కొట్టే దయాకర్, పాక రాజు, ముప్పారపు అశోక్, తుమ్మనపల్లి రమేష్, సతీష్, నాగవల్లి వెంకటస్వామి, కొట్టే వసంత, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పని పైసల కోసం ఎదురుచూపు

## నెలలు గడుస్తున్నా ఖాతాల్లో జమ కాని పైసలు

*నడికూడ,ప్రభాతవార్త:*

కరువు పని పైసల కోసం ఉపాది కూలీలు ఎదురుచూస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ పథకం ప్రవేశపెట్టింది.గ్రామాల్లోనే జాబ్ కార్డు ఉన్న వారికి సంవత్సరంలో 100 రోజులు పని కల్పించి వెంటనే సంబందిత కూలీ ఖాతాలో వారు చేసిన పనికి రోజుల వారిగా డబ్బులు జమ చేయాల్సి ఉండగా నెలలు గడుస్తున్నా ఉపాది కూలీల ఖాతాలో డబ్బులు జమ కాలేదు.నడికూడ మండలంలోని గ్రామాల్లో పని చేసిన ఉపాది కూలీలు చేసిన పనికి పైసల కోసం ఎదురుచూస్తున్నారు.సంబందిత అదికారుల చుట్టు తిరుగుతున్నారు.మండల కేంద్రానికి చెందిన పలువురు ఉపాది కూలీలు తమకు ఇంత వరకు కరువు పైసలు పడ్డలేవని అధికారులు అడిగినా ఎలాంటి సమాదానం లేదని తమ భాదను వెల్లడిస్తున్నారు.ఉపాది పనిలో భాగంగా గ్రామల్లో చెరువు పూడికతీత,హరితహారం మొక్కలు నాటామని ఎండలో సైతం పనులు చేసినా సమయానికి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారు.చేసిన పనికి ఖాతాల్లో ఎపుడు జమ అవుతాయోనని ఎదురుచూస్తున్నారు. ఉన్నతాధికారులు పటి ్టంచుకొని ఉపాది కూలీల డబ్బులు ఖాతాల్లో జమయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

*భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని సుబాస్ కాలనీ రామాలయంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి బోయ పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి పూజించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ కుల సంఘం పట్టణ కమిటీ అద్యక్షుడు మేకల కనకే మాట్లాడుతూ వాల్మీకి మహరి ్ష రామాయణం రచించిన గొప్ప ఆదికవి అని కోనియాడారు. గంగయ్య, మండల రాంబాబు, మీనుగు రవికృష ్ణ, పెండ్యాల రాజు, బొడ్డు వినోద్‌కుమార్, గుజ్జుల శ్రీను పాలో ్గన్నారు.

# జనగామ వార్త



## తిమ్మంపేట గ్రామశాఖ అధ్యక్షుడి తొలగింపు

**జఫర్‌గడ్, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనకపోవడం వల్ల తిమ్మంపేట గ్రామ టీఆర్‌ఎస్ పార్టీ గ్రామ



అధ్యక్షుడి బాధ్యతలనుంచి మండల రాకేష్‌ను తొలగించడం జరిగిందని మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ప్రజల్లోకి తీసుకెళ్లడం కాకుండా పార్టీ కార్యక్రమాల్లో సైతం పాల్గొనడం లేదని దీంతో ఆ పదవి నుంచి తొలగించి నూతన అధ్యక్షుడిగా నూకల మల్లేశ్‌యాదవ్, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఇల్లందుల విజయ్‌లకు నియామక పత్రాన్ని అందచేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పసునూరి మహేందర్‌రెడ్డి, మండల రైతుసమన్వయ సమితి కోఆర్డినేటర్ కడారి శంకర్, నియోజకవర్గ నాయకులు పెండ్లిస్వామి, ఎంపిటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి, సర్పంచ్ పొన్నాల జ్యోతి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్లరాజు, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తోటిమిత్రులకు అండగా నిలుస్తాం..

**బచ్చన్నపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

1999-2000సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసుకుని ఇరవైరెండుసంవత్సరాల తరువాత కలిసి తోటిమిత్రులకు అండగా ఉంటామని, శాశ్వత సహాయ నిధి కూడా ఏర్పాటు చేసుకున్న మిలీనియం బ్యాచ్ మండలకేంద్రంలో జడ్పీఎస్‌ఎస్ పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ



తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు ఆనాటి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తంచేశారు. విద్యార్తులు ఉన్నతస్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన గురువులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచంద్రం, ఓంప్రకాష్, పారిజాతం, బ్రహ్మచారి, ఆంజనేయులు, వెంకటయ్య, చంద్రశేఖర్, రమేష్, పూర్వ విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

**ఏటూరు నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని రొయ్యూర్యు గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 23,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రొయ్యూర్యు గ్రామంలోని పూతల రాజమ్మ ఇంటి వద్ద పేకాట ఆడుతన్నారనే పక్కా సామాచారంతో హెడ్ కానిస్టేబుల్ రామారావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ సుధాకర్, మణి కంఠ, అజయ్, విక్రమ్‌లు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో రామెళ్ల సరేశ్వరరరావు, గుండారపు విజయ్,బెడిక నరేందర్, పూతల చిన్నయ్య, గార రమేష్, గజ్జెల అంకులు ,తలండి త్రినాథ్, ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా కాన్షీరం వర్ధంతి వేడుకలు

**జనగామ టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో కాన్షీరాం 16వ వర్ధంతి కార్యక్రమాన్ని బీఎస్‌పీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనని వాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజన ఉద్యమానికి తన ఆయువునిపోసి మనకు రాజకీయ సోయిని తెలిపిన మహనీయుడు కాన్షీరాం అని కొనియాడారు. కాన్షీరాం పనివిధానంతో మాయావతి సహకారంతో మన బహుజన రథసారథి మాజీ ఐపీఎస్ అధికారి బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలంగాణలో మనకు రాజ్యం తేబోతున్నారని, అందకు మనం అంతా ఆయనకు సహకరించాలని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించే విధంగా నడుచుకోవాలని అదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగారపు రజని, రాహుల్‌రాయ్, ఇరుగు మహేందర్, సోమారపు ఉపేందర్, మోకినపెల్లి చక్రపాణి, జేరిపోతుల మల్లేశం, తుర్కపల్లి కుమార్, చేతల అశోక్, రొడ్డసుధాకర్ తదితరులు పాల్గొనా న్నరు.

**– స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

కాన్షీరాం 16వ వర్ధంతి సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఎస్‌పీ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డురాహుల్‌రాయ్, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంగారపు రజని, మారపాక తరుణ్, గంగారపు రాజు, పైసారాములు, మోతె కొమురయ్య, ముత్యాల కుమార్, శ్రావణ్; చంద్రమౌళి, విష్ణు,రమేష్, శ్రీను, లక్ష్మణ్, పాల్గొన్నారు.



## నేషనల్ అవార్డులకు జీపీల ఎంపిక

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

జాతీయ ఉత్తమ అవార్డుల కొరకు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలను ఎంపికచేసి పంపించడం జరుగుతుందని జిల్లా డీఆర్‌డీవో జి.రాంరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు 9 అంశాలు పేదరికంలేని, ఆరోగ్యవంతమైన, చైల్డ్‌ఫ్రెండ్లీ, నీటిసరఫరాలో ఇబ్బందులు లేని, క్లీన్ అండ్ గ్రీన్, సెల్ఫ్ సాక్రిఫైస్, సోషియాలిటీ సెక్యూర్, తగు ఆర్థికస్థోమత, ఉమెన్ ఫ్రెండ్లీ కలిగిన జీపీలను ఎంపికచేసి నేటివరకు జిల్లాకు పంపించడం జరుగుతుందన్నారు. ఈవిధంగా జిల్లా మొత్తంలో 27జీఈలను ఎంపికచేసి రాష్ట్రానికి పంపించగా అందులో మూడు గ్రామపంచాయతీలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ఇస్తుందన్నారు. ఈనెల 15లోపుజీపీలను ఎంపికచేసి రాష్ట్రానికి పంపించడం జరుగుతుందని వివరించారు. ఈవిషయంపై ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు తగుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళ సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## జనాభా గణనలో బీసీల అంశాన్ని చేర్చాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సీనియర్ వైద్యులు, లయన్ డాక్టర్ రాజరికం దామోదరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక వేత్త దేశవ్యాప్త బీసీ కులగణనకై ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ పాల్గొని మాట్లాడారు. దేశంలో బీసీలము ఎంతమంది ఉన్నామో లెక్కతేల్చి అంతభాగం తమకు దక్కాలని ప్రధానమంత్రిని కోరారు. అందుకే జనాభా గణనలో కులాల లెక్కింపునకై ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం ప్రారంభం చేస్తున్నామన్నారు. 75సంవత్సరాల సా వ్రతంత్ర చరిత్రలో ఇంతవరకు ఎప్పుడుకూడా బీసీ కులాల అంశంపై చర్చలేదని, గణన ద్వారా దేశంలో, రాష్ట్రంలో బీసీలుఎంతమంది ఉన్నారని లెక్క ఇంతవరకు పట్టని అంశంగా మిగిలిందన్నారు. ఈవిషయంపై దేశవ్యాప్తంగా అరవైశాతం పైచిలుకున్న బీసీ, ఓబీసీ సోదరులందరు మేల్కొవాలని పిలుపునిచ్చారు.మన అందరం బీసీ సాధికారత కొరకు బీసీ ప్రయోజనాలకోసం పనిచేయాలన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థికరంగాల్లో, సమాజంలోని ఇతర కులాతో, వర్గాలతో పోలిస్తే బీసీకులాల స్థితిగతులు ఎలా ఉన్నాయి ఏయే రాష్ట్రాలలో బీసీల స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయి ఈ ప్రశ్నలకు అధికార పూర్వక సమాధానాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారిచే ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బీసీల కులగణన అంశాన్ని సెన్సెస్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ రాసిన ఉత్తరాలను రాసి పోస్టాఫీసుడబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో గుల్లపల్లి విద్యాసాగర్, వేణుగోపాలచారి, సతీష్, కూరపాటి విజయ్, నరేష్, విక్రమ్, నారగోని కుమారస్వామి, బుర్ర శ్రీనివాస్, ఉమేష్, రవికుమార్, కొండి రమాదేవి, విద్యావతి, సుమలత, విజయ్ పాల్గొన్నారు.




## పిట్టల కుమారస్వామికి సన్మానం

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శివునిపల్లి గ్రామ పెద్దమ్మతల్లి గుడిప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్‌యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న పిట్టల కుమారస్వామి ముదిరాజ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక స్టేషన్‌ఘన్‌పూర్ మండల గౌరవ అధ్యక్షులుగా నియామకం కావడం హర్షణీయం అన్నారు. కుమారస్వామి ఇలాగే మండలస్థాయి నుంచి జిల్లాకు, అలాగే రాష్ట్రస్థాయి వరకు వెళ్లి వికలాంగుల శ్రేయస్సుకు తనవంతు సహాయ సహకరాలు కావాలన్న తమ యూత్ తరుపున అందించడానికి తాము ఎల్లప్పుడు ముందువరుసలో ఉంటామని తెలిపారు. అనంతరం పిట్టల కుమారస్వామిని శాలువాతతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్‌యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు సాంబరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి అనిల్, ఆర్గనైజర్ రమేష్, సభ్యులు శివలింగం, రాకేష్, సిద్దు, తిరుపతి, నాగరాజు, రాజశేఖర్, శ్రీకాంత్, అజయ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడలే పట్టుకొమ్మలు

**-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-సబ్ డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభం**

*కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

గ్రామీణ క్రీడలే పట్టుకొమ్మలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటారం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లను కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. ఈసందర్భంగా డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..యువత పెడదారిన పడకుండా సన్మార్గాలను ఎన్నుకొని మంచి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యతో పాటు క్రీడలు మంచి గుర్తింపునిస్తాయని తద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం, కాళేశ్వరం, కొయ్యూర్, పలిమెల ఎస్ఐలు శ్రీనివాస్, సుధాకర్, లక్ష్మన్ రావు, సత్యనారాయణ, అరుణ్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.





# రేపాకలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

*రేగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

మండలంలోని రేపాక గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా ఉపాధ్యక్షులు మండల ధనపాల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయ సనాతన ధార్మిక స్థాపన మహర్షి వాల్మీకి ద్వారా జరిగిందని, ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. ధర్మం, సత్యం, సోదరభావం, ప్రజాపాలన రామాయణంలో కండ్లకు కట్టినట్లుగా కనిపిస్తాయని దానికి కారణం వాల్మీకినేనని అన్నారు. వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో కులపెద్దలు గుల్ల నర్సయ్య, కుర్రే గంగయ్య, సర్పంచ్ పొనగంటి తిరుపతి, ఎంపిటీసీ వెంగళ సుజాత-నర్సయ్య, ఉపసర్పంచ్ గుల్ల తిరుపతి, కొండాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, వాల్మీకి యూత్ నాయకులు, గుల్ల రాజేందర్, మండల రవి, మీసుగు శివ, గుల్ల హరికిషన్, మండల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## విద్యుత్ వైరు తెగిపడి పాడిగేదె మృతి

*రేగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



సాగునీటి బావుల నుండి విద్యుత్ వైర్ల కనెక్షన్లు, ట్రాన్స్ ఫార్మర్లు వెళ్లే విద్యుత్ వైరు గతంలో కొంత లూజ్ వైండింగ్ ఉండడం వల్ల ఆదివారం సాయంత్రం సమయంలో గాలి దుమారానికి జాయింట్ తెగి సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అంబాల భాస్కర్‌కు చెందిన పాడి గేదె మీద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సుమారు పాడి గేదె విలు రూ.70వేల వరకు ఉంటుందని వెల్లడించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పాడి గేదె మృతి చెందినట్లు, ప్రభుత్వం నుండి తక్షణమే సహాయం అందించి బాధితున్ని ఆదుకోవాలని గ్రామస్తులు, సర్పంచ్ అంబాల చందు కోరుతున్నారు.

## నాయకపోడ్ కులస్థుల అభ్యున్నతికి పాటుపడాలి

**-జిల్లా అధ్యక్షులు భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ రాంచంద్రం**

**-నాయకపోడ్ సేవా సంఘం పట్టణ కమిటీ ఎన్నిక**

**-అధ్యక్షునిగా కాగిత సాగర్, ప్రధాన కార్యదర్శిగా గంట శేఖర్**

*భూపాలపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పట్టణ కమిటీని ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని తేజస్వీ కళాశాలలో నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాగిత సాగర్, ప్రధాన కార్యదర్శిగా గంట శేఖర్, వర్కింగ్ ప్రసిడెంట్ పెరుమాండ్ల సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య మాట్లాడుతూ..నాయకపోడ్ కులస్తులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, నాయకపోడ్ కులస్థుల అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. నాయకపోడ్ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. నాయకపోడ్ కుల సంఘాన్ని బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో కమిటీలను పూర్తి చేసి అందరిని జాగృతం చేసి నాయకపోడ్ కులస్తులను చైతన్య పరిచి వారి హక్కులను సాధించుకునే దిశగా పోరాడాలని సూచించారు. అంతకముందు ఆదివాసీ ఆరాధ్య దైవమైన కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొమురంభీం ఆదివాసీ కులస్తుల అభ్యున్నతికై పోరాడిన విధానాన్ని వారు గుర్తుకు చేసుకున్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కందెల రాంచందర్, రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రామినేని కిరణ్ కుమార్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఒల్లాల మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, కొత్తపెల్లి లక్ష్మీ స్వామి, కోశాధికారి తోట రాకేష్, వేశాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల రాంబాబు పాల్గొన్నారు.



## కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*



బహుజన ఉద్యమ సిద్ధాంత కర్త, రాజకీయ వ్యూహకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను సైకిల్ మీద తిరుగుతూ ప్రచారం చేస్తూ బహుజనులలో ఓటు చైతన్యాన్ని పెంచేందుకు వారు తమ ఓటు తమకే వేసుకునేందుకు ఓటును అమ్ముకోకుండా ఉండేందుకు వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు విస్తృతంగా ప్రచారం చేశారని అన్నారు. కొత్తగూడెం అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోల మల్లిక, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, అనిల్, కుమారి పాల్గొన్నారు.

## హథీరాం సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

హథీరాం సేవా సంఘం పట్టణంలోని బానోతు వీధి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా బానోతు జమ్మునాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోతు సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడుగా బానోతు రాజునాయక్, బానోతు సోమ్లానాయక్, ఉపాధ్యక్షుడుగా పోరిక కరణ్‌సింగ్, బూక్య సారమ్మ, కోశాధికారిగా బానోతు రాజునాయక్, గౌరవ సలహాదారులుగా బానోతు సేవానాయక్, బానోతు బాలు నాయక్, ప్రచార కార్యదర్శిగా బానోతు రాజేందర్, సహాయ కార్యదర్శిగా బాబురావు, బూక్యకల్పన ఎన్నికయ్యారు.





# టిసిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాటారపు రాకేష్

**-ఉత్తర్వులు జారీ చేసిన సింపల్ రాథోడ్**

*కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించినట్లు తెలిపారు. ఈసమావేశానికి అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. జిల్లాల వారిగా చేసిన కార్యక్రమాలపై భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. ఈసమావేశంలో తెలంగాణ వినియోగదారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాటారపు రాకేష్ గౌడ్‌ను ఎన్నుకుని నియామకపు పత్రాన్ని నేషనల్ కన్స్యూమర్ ఫోరం అధ్యక్షురాలు సింపల్ రాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. నియామకంపై రాకేష్ మాట్లాడుతూ..వినియోగదారుల హక్కులకై, సామాన్య ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న వ్యాపార వాణిజ్య రంగాల వ్యాపారస్థులను గుర్తించి, కల్తీపై పోరాటం కొనసాగిస్తామని, వినియోగదారుల రక్షణ చట్టంపై జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల వారీగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించి, వినియోగదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నమ్మకంతో తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినా నేషన్ కన్స్యూమర్ ఫోరం అధ్యక్షురాలు సింపల్ రాథోడ్‌కి, నియామకానికి కృషి చేసిన అంబు రాథోడ్‌కు, జిల్లా అధ్యక్షురాలు గడ్డం సృజనలకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రకటించారు.






## మహాసభలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త



సీపీఐ 24వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కోమురయ్య భవన్‌లో జాతీయ మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో బీజేపి ప్రభుత్వం అవలంబిస్తున ౧ విధానాలు, ప్రవేటీకరణ, కాంట్రాక్టీకరణను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో నిర్వహించే జాతీయ మహాసభలను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మోటపలుకుల రమేష్, కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, సొతుకు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:

మండలంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పౌర్ణమి ప్రముఖ్త శ్రీ సుదర్శన హవనం ఉదయం9 గంటలకు ప్రారంభమైంది. 11.30 గంటలకు పూర్ణాహుతి వేద పారాయణం, మహాకుంభ ప్రోక్షణ, తీర్ధ ప్రసాదగోష్టి, ఇత్యారి కైంకర్యములు జరిగాయి. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 19వ తేదీన ఆలయంలో శ్రీ లక్ష్మీనారాయణ కల్యాణం జరగనుందని చెప్పారు.



## వాహదారులు పెండింగ్ చలాన్లను చెల్లించండి

పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్, డీసీపీ పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మధుసూధన్ పర్యవేక్షణలో సీఐ బాబులాల్ ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ ఎస్సై సిలువేరు డేవిడ్ పాత బీట్ బజార్ ప్రాంత పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్06ఈజీ1985 టూ వీలర్‌ను అదుపులోకి తీసుకోగా ఆ వాహనంపై దాదాపు 26 పెండింగ్ చలాన్లను పూర్తిగా కట్టించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వాహనదారులు తమ వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను తప్పనిసరిగా చెల్లించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పక కలిగి ఉండాలని వాహనదారులకు ట్రాఫిక్ అవగాహణ కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ సిబ్బంది, పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్, ఆసరా ఫించన్ పథకాలు పేదలకు కొండంత భరోసా

**-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్**

పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 32, 33, 34, 40, 41 డివిజన్ల లబ్ధిదారులకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవతోతెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి, ఆసరా ఫించన్ పథకాల ద్వారా మంజూరైనటువంటి చెక్కులను ఆదివారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు, ఏ నాయకులు చేయలేని విధంగా సీఎం కేసీఆర్ నిరుపేదలకు అండగా ప్రతి ఇంట్లో సంతోషాలు నింపుతున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమి కులమత పేదలు లేకుండా అంబేద్కర్‌ఆశయాలను ఆచరణలో పెడుతూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా నిరుపేదలు సమాజంలో గర్వంగా తల ఎత్తుకొని జీవించేలా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని అందులోభాగమే ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి, ఆసరా పింఛన్లు, ఇంకా అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఈ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేదలకు భరోసాగా నిలుసునతన్న పథకాలని ప్రజలు సగర్వంగా చెప్పుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలనే తపన, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో గతంలో లేని విధంగా తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ఇప్పుడు ప్రజల కళ్లముందే జరుగుతున్నదని ప్రజలు కోరుకున్న విధంగా వరంగల్ నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మా రవి భోగి సువర్ణ సురేష్, సోమిశెట్టి ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కస్టర్డ్ ఆపిల్ నోరూరించే చింతపల్ పండ్లు

**-తింటే రోగాలు మాయం**

ఎల్కతుర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో తెలంగాణ కస్టర్డ్ ఆపిల్ సీతఫల్ పండ్లు మండల కేంద్రానికి అడవుల నుంచి పెద్ద పెద్ద గుట్టల నుంచి తీసుకవచ్చి తెచ్చి అమ్ముతున్నారు. ఈ సందర్భంగా కొనుగోలుదారులు అమ్మకం దారులు మాట్లాడుతూ ప్రతి ఏడు సీజనల్‌లో అక్టోబర్ నెల నుంచి నవంబర్ వరకు రెండు నెలలపాటు జోరుగా సీతాఫల్ పండ్లు దొరుకుతూ సహజ సిద్ధంగా దొరికే ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో ఉండే ఇతర అవయవాలు మెరుగ్గ ఉంటాయని మూత్రపిండాల వ్యాధులుమూత్రంలో మంట ఇతర వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని ఈ పండ్లలో 100శాతం పోలిక్ యాసిడ్ ఉంటూ షుగర్, బీపీ కళ్ళ చూపు మోకాళ్ల నొప్పులు లాంటి తగ్గే రుగ్మత గుణాలు ఈ పండ్లలో అధిక శాతం ఉంటుందని ఒక్క పండు ధర రూ. 10 నుంచి 15 వరకు అమ్ముతూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. అలాగే పిల్లలలో రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా జ్ఞాపక శక్తి శరీర అవయవాలపై సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా కాపాడుతుందని ఆహార అలవాట్లు అనారోగ్యం భారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు పుష్కలంగా ఉన్నాయని వారు తెలియజేస్తున్నారు.

## తెల్లం ధర్మయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**-డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లం ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు పాల్గొని ధర్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ధర్మయ్య ఎనలేని కృషి చేశాడని ఆయన అన్నారు. రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్ బాబు, ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పూజారి సూర్యచంద్రరావు, సర్పంచ్‌లు మడకం చంద్రశేఖర్, తెల్లం రామకృష్ణ, వర్సా శివరామకృష్ణ, నాయకులు కొడిమి శ్రీను, జగిడి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు అధికారంతోనే సమన్యాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బహుజనులకు అధికారం వస్తేనే సమన్యాయం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ మండల కన్వీనర్ సరియం భీమ్ అన్నారు. బిఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం వర్ధంతి సందర్భంగా సీతానగరం గ్రామంలో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరియం భీమ్ మాట్లాడుతూ .. బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరాం అంబేద్కర్ రచించిన కులనిర్మూలన గ్రంథం ద్వారా ఆకర్షితుడై ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఒక దళిత మహిళను నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప నాయకులు కాన్షిరాం అని తెలిపారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కాన్షిరాం కలలు కన్న రాజ్యాన్ని నిర్మించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# బీఎస్పీ వరంగల్ తూర్పులో ఘనంగా కాన్షిరామ్ వర్ధంతి వేడుకలు

**-పాల్గొన్న వరంగల్ తూర్పు మహిళ కన్వీనర్ సోమ లక్ష్మి**

పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేటలోని సీకేఎం కళాశాల జంక్షన్ వద్ద కాన్షిరామ్ వర్ధంతి వేడుకలు వరంగల్ జిల్లా బీఎస్పీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, బహుజనులు పేద ప్రజల ఆశాజ్యోతి, తన తుది శ్వాస వరకు బహుజనుల ఐకమత్యం కోసం పోరాడిన మహాజ్ఞాని బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని కుల, మతాలకు మార్గర్శిగా అన్ని వర్గాల వారు దేశాన్ని పాలించడమే అంతిమ లక్ష్యంగా పెట్టుకున్న కాన్షిరామ్ ఆశయాలు నెరవేరుస్తామని ఆమె తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు జన్ను భరత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, తూర్పు ప్రధాన కార్యదర్శిజన్ను అనిల్, వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి, తూర్పు సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిమెళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి అంగడిగా మారింది

**- చిరువ్యాపారులకు పొంచి ఉన్న ప్రమాదం**

**- అధికారులు వేరే చోట స్థలాన్ని వ్యాపారులకు కేటాయించాలి**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
గతంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న నాటి నుండి చుట్టుప్రక్కల మండలాల రైతులు ప్రతి ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బజారు, పాత బజారు కలిపే రైల్వే అండర్ బ్రిడ్జి చిరు వ్యాపారులకు జీవనోపాధిగా మారింది. కురవి గేటు నుండి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైపు అలాగే రామమందిరం, మున్సిపల్ కార్యాలయం, రైల్వే స్టేషన్, బుక్క బజార్ ప్రాంతాల వైపు వాహనాలతో పాటు బాట సారులు వెళ్లాలంటే ఈ మార్గాల వైపు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లక తప్పదు. ఇలాంటి సమయంలో ఆకుకూరలు, టమాట, ఉల్లి, మిర్చి, వంకాయ, ఇతర పంటలకు సంబంధించిన మొక్కలను తీసుకువచ్చి చిరువ్యాపారులు అండర్ బ్రిడ్జి దగ్గర విక్రయాలు జరుపుకుంటున్నారు. ఇలా అనేక సంవత్సరాల నుండి కొనసాగుతుంది. వాహనదారుల వలన చిరు వ్యాపారులకు ప్రమాదం పొంచి ఉన్నది. ఇలా అనేక సార్లు సామాన్య ప్రజలతో పాటు చిరువ్యాపారులు వివిధ పత్రికలలో వార్తా కథనాలు వచ్చినప్పటికి ప్రజా ప్రతినిధులలో గాని, అధికారులలో గాని కనీసం ఏమాత్రం స్పందన రాకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జిలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న రైతులకు అదే సమీపాన వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండే ప్రాంతాన్ని కేటాయిస్తే వారి జీవనోపాధిగా వీలు కలుగుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కసారి పునరాలోచన చేసి వారికనుకూలమైన ఏర్పాట్లు చేయాలని, లేకుంటే ప్రమాదాలు పొంచి ఉండే అవకాశముందని పేర్కొన్నారు.



# ఘనంగా చేగువేరా 55వ వర్ధంతి వేడుకలు

**- అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు వికాస్**

*మహబూబాబాద్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు వికాస్ మరియు కోశాధికారి బయ్య సాయిప్రియ చేగువేరా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆరనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రోతో పాల్గొని క్యూబాలో మంత్రి పదవిని అధిరోహించారు. బొలివియా దేశ స్వాతంత్ర్యం కోసం మంత్రి పదవిని సైతం వదులుకొని అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగదెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, ఆయన మృతదేహం వద్దకు వెళ్లి చూడడానికి కూడా అమెరికా సైన్యానికి చెమటలు పట్టాయని, అంతటి పోరాట చరిత్ర కలిగిన వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడని, ఆయన స్ఫూర్తితో విద్య, వ్యతిరేక విధానాలపై దేశంలో ఉన్న అసమానతలపై, ఆకలి లేని, పేదరికం లేని, అత్యాచారం లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్షం బిందు, ఇందు, వరుణ్, నందు, సాయి, రేవంత్ రెడ్డి, అఖిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
అనేక సంవత్సరాల నుండి జిల్లాలో పోడు చేసుకొని జీవిస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కౌలురైతులకు గుర్తింపు కార్డులు, రైతు ఋణసాయం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా జిల్లాలో రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 15,16 తేదీలలో కేసముద్రం మండలంలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగ్య నాయక్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రాములు, ఉమ, వెంకట్ రెడ్డి, దుడ్డెల రామ్మూర్తి, వెంకన్న, నగేష్, కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే

*మరిపెడ, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
ప్రతి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినవారు గెలుపు కొరకు కృషి చేయాలని దంటకుంట తండ సర్పంచ్ భరత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వీరారం శివారు దంటకుంట తండ గ్రామ పంచాయితీలో మండల స్థాయి కబడ్డి, క్రెడిట్ టోర్నమెంటును నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 15 వేల రూపాయలు కలిగిన షీల్డు, రెండవ బహుమతిగా 10 వేల రూపాయలు కలిగిన షీల్డు, మూడవ బహుమతిగా 5 వేల రూపాయలు కలిగిన షీల్డులను ఆయన చేతుల మీదుగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో క్రీడాకారులకు దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ నాయక్, వెంకన్న, రాజు, మంగి, శ్రీనివాస్, గణేష్, నరేష్, చరణ్, కళ్యాణ్, జయంత్, పాల్గొన్నారు.



# ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
గిరిజన ఆదివాసి గోండు ప్రజల విముక్తి కోసం జల్‌జంగల్ జమీన్ నినాదంతో మా అడవిలో మా రాజ్యం, మా గూడెంలో మా రాజ్యం అంటూ గోండు జాతి, కోయ జాతిని చైతన్యపరచడంలో ప్రధాన భూమిక పోషించిన ఆదివాసి ముద్దుబిడ్డ కొమురం భీం వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏటిగడ్డ తండ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్ మాట్లాడుతూ బడుగు జీవుల ఆర్థికాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించడంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తి కొమురం భీం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పర్తి శ్రీధర్, లింగాల వీరభద్రం, శంకర్ నాయక్, రవి, బానోత్ పీట్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.






# పనులు నాణ్యతతో చేపట్టాలి

*మరిపెడ, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సకాలంలో నాణ్యతతో చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆదివారం మండలంలోని గుండెపుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు – మన బడి కార్యక్రమంలో విడుదల అవుతున్న నిధులను వృధా కాకుండా ప్రాధాన్యత క్రమంలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. జిల్లా అధికారులు పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. ఆయన వెంట శ్రీకాంత్, రవి కుమార్, సంపత్, పర్శురాములు, ప్రదీప్, సాయి బాబు, రాజీవ్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
ముస్లీం సోదరులు ఎంతో ఆరాధ్య దైవంగా భావించే మిలాద్ ఉన్ నబీ మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఆదివారం ముస్లీం మత పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులలో ర్యాలీని నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ముస్లీం మత పెద్దలు ఎండీ అరుణ్, అసద్, ఖలీల్, సయ్యద్ రిజ్వీ, హైమద్, యూసుఫ్, రెహమాన్, పాల్గొన్నారు.



# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

*నెల్లికుదురు, అక్టోబర్ 09, (ప్రభాతవార్త):*
మండల కేంద్రానికి చెందిన బొమ్మరాతి శైలజ ఇటీవల మృతి చెందగా 1994–95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి నర్సింహులపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న మిత్ర బృందం ఆదివారం మండల కేంద్రంలోని ఆమె నివాసంలో కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.



## తనేజిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకొని తనేజిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. గోదావరిఖని గాంధీనగర్‌లోని నురాని స్కూల్ నుంచి ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు తనీమ్ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ నాయకత్వంలో చేపట్టారు. ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ అలీ మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రబ్బీల్ అవ్వల్ నెలను గొప్ప నెలగా వివరించారు. ఈ నెలలోనే మహ్మద్ ప్రవక్త జన్మించడం జరిగిందని, ప్రవక్త ఒక్క ముస్లింలకే కాదు మొత్తం మానవాళికి ఆదర్శమూర్తిగా, ధనిక, పేద అనే బేధం లేకుండా, కుల బేధం లేకుండా అందరినీ ఐకమత్యంగా నడవాలని అల్లాహ్ ఆదేశాలను అందరికీ తెలియపరిచిన గొప్ప వ్యక్తి అని, ఇలాంటి గొప్ప మానవతా మూర్తి, మహోన్నతమైన వ్యక్తి ప్రవక్త జన్మదినోత్సవ వేడుకలను ప్రపంచ మానవాళి మొత్తం ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఊరేగింపులో సురాని మసీద్ అధ్యక్షులు రియాజ్ బేగ్, మక్క సమీద్ అధ్యక్షులు షేక్ అలీ, జమ్మ మసీద్ అధ్యక్షులు ఖాసీం, మదీన మసీద్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జాని, తనీమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ సభ్యులు సర్వర్ హుస్సేన్, హబీబ్బేగ్, జాకీర్ హుస్సేన్, హుస్సేన్ చిస్తి, మీర్ జాకీర్, మహ్మద్ మున్వర్, మీర్ ఫయాజ్ అలీ, సయ్యద్ మెయిన్, ఇలియాజ్ ఖాద్రి, లియాఖత్ అలీ బేగ్, జానీ, ఆగ్రతాజ్, నాజీమొద్దిన్, జాకీర్ నజీమ్ తదితరులున్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన గొప్ప దర్శకుడు కాన్షిరాం

ముత్తారం, ప్రభాతవార్త.



భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా బహుజన రాజకీయాలను అందికీ పరిచయం చేసి, రాజ్యాధికారం రుచి చూపించిన గొప్ప దర్శకుడు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షి రాం అని పార్టీ మంథని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఏట సంపత్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో కాన్షిరాం 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్ర పటానికి ఏట సంపత్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి బహుజనులకు రాజకీయ చైతన్య స్ఫూర్తిని నింపారని, ఓట్లు మావి, సీట్లు మీవా అని దేశంలో రాజకీయ ప్రకంపనలు కాన్షిరాం సృష్టించారని అన్నారు. బిఎస్‌పి స్థాపించిన అనతి కాలంలోనే జాతీయ పార్టీగా తీర్చిదిద్ది దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన బహుజనులకు రాజ్యాధికార రుచి చూపిన గొప్ప మార్గదర్శకుడు కాన్షిరాం అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ ముత్తారం మండల కన్వీనర్ మంతెన రాజు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి మర్రి బానేష్, బిఎస్‌పి నాయకులు బూడిద అజయ్, తాండ్ర సన్ని, బూడిద రాకేష్, మిర్జల రాకేష్, మంథని సంతోష్, సందీప్, మహేష్, చరణ్, రాజయ్య, విజయ్ తదితరులున్నారు.

## ఉన్నత విద్యకు దాతలు సహకరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తన ఉన్నత విద్యకు దాతలు సహకరించాలని పెద్దపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థి కప్పుల పవన్ సాయి కోరాడు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయి మాట్లాడారు. ఎంసెట్‌లో 36343 ర్యాంక్, జెఈఈలో 2803వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నాడు. సాయి వారణాసిఐఐటిలో సీటు పొందినట్లు వివరించాడు. కళాశాల ఖర్చులు ఏడాదికి 2.50లక్షలు అవుతుందని వాపోయాడు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపాడు. దాతలు సహకరిస్తే ఉన్నత విద్యను పూర్తి చేస్తానని విన్నవించాడు. సహాయం చేయదలుచుకున్న దాతలు 9395585517 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం అందించాలని కోరారు.

## నేడు పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్స వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నేడు, రేపు జరుగున్నాయని ముత్తారం ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9గంటలకు కలశ, గణపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, నవగ్రహ పూజ, కళశస్థాపన, అగ్నిప్రతిష్ట, హోమం కార్యక్రమం, తదుపరి హారతి, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఉంటాయని, అదేవిధంగా మంగళవారం ఉదయం 8గంటలకు అభిషేకం, అలంకరణ, బలిహరణ, హారతి, తీర్థ ప్రసాద వితరణ, మొదటి బోనం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు. పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానిస్తూ ముదిరాజ్ కులస్థులు, పెద్ద మనుషులు ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, దరియాపూర్ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనులకు ఆహ్వానపత్రికలను అందజేశారు. ఆహ్వానించిన వారిలో మల్యాల శంకర్, సిద్ధ శ్రీను, అనుము వీరాస్వామి తదితరులున్నారు.

## సిఐటియు జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఐటియు పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలు డిసెంబర్ 10, 11 తేదీలలో ఎన్టీపీసీ ప్రాంతంలో జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు తెలిపారు. మహాసభల జయప్రదం కోసం ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెండే శ్రీనివాస్, కోశాధికారి ఎం.రామాచారి, నర్మెట్ల నర్సయ్య, బూడిద గణేష్, వెంకటస్వామి తదితరులున్నారు

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ బిజెపి కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో మహా కవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణం వంటి మహాగ్రంథాన్ని మానవాళికి అందించిన గొప్ప రచయిత వాల్మీకి మహర్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, నాయకులు అన్నారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దవంగర, అక్టోబర్ 09, ప్రభాతవార్త

మండలంలోని మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన పనులు త్వరగి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్



శశాంకా అధికారులకు అదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవి నూతన భవన నిర్మాణ పనులు, చిట్యాల ప్రభుత్వ పాఠశాలను ఆకస్మీకంగా సందర్శించారు. మొదటి విడతో రెండు పాఠశాలలో చేపట్టిన మురుగుదోడ్లు, వంటగది నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. పనుల పూర్తి కాకపోవడంతో అసహనం వ్యక్త పరిచారు. సివిల్ వర్క్‌పూర్తి చేసిన వెంటనే పెయింటింగ్ చేసేందుకు ఒ సంస్థ రేడిగా ఉందన్నారు. పూర్తయిన వాటికి ఎంబీ రికార్డు పూర్తి చేసిన వేంటనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఆయన వెంట యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు, సర్పంచ్ జలగం లక్ష్మి, ఆర్‌డివో రమేష్, ఏఈ అశోక్‌కుమార్, కార్యదర్శులు, ఎస్ఒ స్రవంతి, నాయకులు శేఖర్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స



చేయించుకొని వైద్య ఖర్చుల కోసం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మండల కేంద్రానికి చెందిన రేకుంట్ల సమ్మయ్యకు 60వేల రూపాయలు, కోరే రాజేశంకు 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ఆదివారం కమాన్‌పూర్ స్థానిక బస్టాండ్ వద్ద లబ్ధిదారులకు బిఆర్ఎస్ పార్టీ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌ఎపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు నీల రాజయ్య, నాయకులు నీలం శ్రీనివాస్, ఇనగంటి జగదీశ్వర్ రావు, గుర్రం లక్ష్మిమల్లు, గడప క్రిష్ణమూర్తి, జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, కమ్మగోని అనిల్, దాసరి రాంచందర్, గొడిశెల స్వామి, రాజయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఆదివాసీ చట్టాల అమలులో విఫలం

*గంగారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కొరకు రూపొందించిన చట్టాలను అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు విఫలమవుతున్నాయని కెయుసి ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ అన్నారు. మండలంలోని బావురుగొండలో ఆదివారం నిర్వహించిన అమరుడు కొమురంభీం 82వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల కొరకు 1/70 భూ బదలాయింపు చట్టం, పెసా, అటవీ హక్కుల చట్టాలను అమలు చేయాల్సి ఉందన్నారు. ఆదివాసీలు తమ హక్కుల కొరకు నాటి నుండి నేటి వరకు నిరంతరం వివిధ రూపాలలో ఉద్యమాలు చేస్తూనేఉన్నారన్నారు. ఏజెన్సీలో అదివాసీలకు తమ వారసత్వంగా వచ్చిన పట్టా భూములు కూడా ధరణిలో తొలిగించి రిజర్వ్‌ఫారెస్టు భూములుగా వేలాది ఎకరాలను మార్చడం వల్ల ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పట్టా భూములను రీ సర్వే చేసి పట్టాలివ్వాలని డిమాండ్ చేసారు. ఆర్ఓఎఫ్ఆర్ కింద ప్రతి ఆదవాసీ కుటుంబానికి 10 ఎకరాలకు హక్కు పత్రాలివ్వాలన్నారు. వీటికి రైతుబంధు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముడిగ రాంచందర్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ముడిగ వీరభద్రపోతయ్య, గ్రామ పటేల్ ఈసం సూరపాపయ్య, గ్రామ పెద్దలు మేడ ఎల్లయ్య, వజ్జ సారయ్య, యూత్ సభ్యులు ముడిగ విజయ్‌కుమార్, ఈక క్రాంతికుమార్, ముడిగ సంపత్క ుమార్, మహిళసంఘ నాయకురాలు వజ్జ పద్మ, ఈసం సుమలత, సమ్మక్క పాల్గొన్నారు.



## దేశ రాజకీయాలను మలుపుతిప్పిన పోరాట యోధుడు మాన్యవర్ కాన్షిరాం

### - బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎల్ విజయకాంత్

*డోర్నకల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

దేశ రాజకీయాలను మలుపుతిప్పిన పోరాట యోధుడు మాన్యవర్ కాన్షిరాం అని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎల్ విజయకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు కోండ్రు అరుణ్ అధ్యక్షతన బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 16వ వర్దంతి సందర భ్ంగా చిలుకోడు నుండి డోర్నకల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలకు ఆచరణ రూపం బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనుల ఆధిపత్యం కోసం, సమాజ మార్పు కోసం ఎన్నికలు జరిగేట్లు దేశ రాజకీయ మలుపు తిప్పిన పోరాట యోధుడు మాల్యావర్ మాన్యవర్ కాన్షిరాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి అయినాల పర్శురాములు, నాయకులు ధరావత్ సురేష్ నాయక్, రమేష్, కృష్ణమూర్తి, ఆనందరావు, నరేందర్, మహేష్, నవీన్, సాయి, ప్రవీణ్, వినోద్, సంపత్, బోట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ వైన్స్‌లో 21 సం॥లు నిండని మైనర్‌కి మద్యం అమ్మకం

### - నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులు

*తొర్రూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

డివిజన్ కేంద్రంలోని గణేష్ వైన్స్‌లో 21 సం॥లు నిండని పిల్లలకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంలో తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నాలుగు నుండి ఐదు వరకు ఉన్నాయి.



ఆదివారం డివిజన్ కేంద్రంలో మైనర్లకు మద్యం అమ్మకాలు చేస్తూ వారిని



బానిసలుగా మారుస్తున్నారు. దీనివల్ల వారు విచక్షణా జ్ఞానం కోల్పోతారు. చిన్నవయస్సులోనే మద్యానికి అలవాటు పడడం వలన వాహనాలను అతివేగంగా నడిపి వారి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల చేయూత అభినందనీయం

*జఫర్‌గడ్, అక్టోబరు 9, ప్రభాతవార్త:*

మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలోని జిల్లాప్రజాపరిషత్ హైస్కూల్‌లో 1999-2000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా హిమ్మత్‌నగర్ తిమ్మాపూర్, సూరారం, తమ్మడపల్లి(జి) గ్రామాలకు చెందిన నాటి పూర్వ విద్యార్థులు రూ.60వేల వ్యయంతో స్టేజీ నిర్మాణం చేపట్టి మండలంలో ఆదర్శంగా నిలిచారని, హిమ్మత్‌నగర్‌సర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు. స్టేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల సహకారం అభినందనీయం కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీలమ్మ, సోమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కుమార్, విద్యాకమిటీ చైర్మన్ మంజుల, ఉపాధ్యాయులు సురేష్, నర్సయ్య, సుదర్శన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## జిల్లా చరిత్రపై వ్యాసాలకు ఆహ్వానం

*మహబూబాబాద్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

రాష్టంలోని వివిధ జిల్లాలకు చెందిన, వివిధ అంశాలపై సమగ్ర సమాచారంతో జిల్లా గ్రంధాలలో వెలువరించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్ సంకలి ్పంచింది. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా గ్రంధాల రచనకు సన్నాహాలు జరుగుతున్నాయని సమగ్ర స్వరూపం, గ్రంధ రచన కమిటీ కన్వీనర్ డా॥ మద్దెర్ల రమేష్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇప్పటికే ఆయా అంశాలపై 25 వ్యాసాలు రచయితల నుండి అందాయని, ఇంకా జిల్లా ప్రాధాన్యత అంశాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులపై వ్యాసాలు సమగ్రంగా రావలసి ఉందని, జిల్లాలోని వ్యాసకర్తలు, వ్యాసాలను ఈ నెల 20 లోగా పంపించాలని కోరారు. సమాచారం కోసం సెల్ నెం. 99851 35771కి సంప్రదించాలని కోరారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

*బయ్యారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా వట్టం సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా మెస్ రఘువరన్, ఇర్ప రామారావు, ప్రధాన కార్యదర్శి వర్స ప్రకాష్, సలహాదారు ఇర్ప రాజేష్‌లు ఎన్నికయ్యారని సంఘ జిల్లా అధ్యక్షులు దాసరి రాజేష్ తెలిపారు.

## మేరు కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి

*పాలకుర్తి, అక్టోబరు 9, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో మేరు కులస్తుల ఆర్థికపరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని ప్రభుత్వం మేరు కులస్తులకు ఇతర కులాల మాదిరిగా వెంటనే మేరుబంధును ప్రకటించాలని మేరుసంఘం అధ్యక్ష,



కార్యదర్శులు రాజ్‌కమల్, సోమ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మేరుసంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరగబోయే దసరా ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేరు కుల వృత్తిచేసే వారికి ఉపాధి కరువైందని, మేరు కులస్తుల కులవృత్తిని ఇతర కులాల వారు కూడా చేస్తున్నందున పూటగడవని పరిస్థితుల్లో మేరు కులస్తులు ఇతర రపాంతాలకు వలసవెళ్లి కూలిపనులు చేసుకుంటున్నారని అలాంటి వారిని ప్రభుత్వం చొరవచూపి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అశోక్‌బాబు, సత్యం, వెంకటనర్సయ్య, రవి, శేఖర్, సోమన్న, లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి ఉపేందర్, జగదీష్, రమేష్, సతీష్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*

మండలత కేంద్రంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రాత్రి ముస్లిం సోదరులంతా స్థానిక మసీదులో జాగారం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఆదివారం ఉదయం ర్యాలీని మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ జెండా ఊపి ప్రారంభించారు. కమాన్‌పూర్, గుండారం, కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద నుంచి కమాన్‌పూర్ వరకు చేరుకుంది. అనంతరం స్థానిక ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో సహపంక్తి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో నజీబ్, లల్లూ, అహ్మద్, ఇక్బాల్, సుహేల్, అఫ్రోజ్, అఫ్జల్, షానవాజ్ తదితరులున్నారు. ద్వారా ఒత్తిడి పెంచుతున్నట్లు ప్రసాద్ తెలిపారు.

# అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం : ఎర్రబెల్లి

## దేశానికే ఆదర్శం తెలంగాణ పథకాలు

**పెద్దవంగర,అక్టోబర్ 09,ప్రభాతవార్త**

మహాబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలాల విభజనలో భాగంగా పెద్దవంగర మండలం నూతనంగా ఏర్పాటు అయినప్పటి నుండి మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటి వరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.కార్యాలయ నిర్మాణాలపై దృష్టి సారించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన కార్యాలయ నిర్మాణాలకు కోటి రుపాయల నిధులు మంజూరు చేయించారు.ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తహాశీల్దార్ కార్యాలయ శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి కోటి రుపాయల వ్యయంతో నిర్మించనున్న తహాశీల్దార్ కార్యాలయ భవనానికి జిల్లా కలెక్టర్ శశాంకాతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పిస్తూ ఆపద్బాంధవుడిగా,ఆత్మబంధువుగా నిలుస్తున్న నాయకుడు సీయం కేసీఆర్నని అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీయం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు.రైతు భీమా,సకాలంలో ఎరువుల పంపిణీ,నాణ్యమైన విధ్యుత్తు 24 గంటలు సరఫరా ఇలా అన్ని రకాల పథకాలు అమలు చేస్తురన్నారు.ప్రస్తుతం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి వాటిని అధిగమిస్తూ ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు చేర్చే విధంగా ముఖ్యమంత్రి చొరువ చూపుతున్నారని తెలియజేశారు.ముఖ్యమంత్రి ప్రజల బాగోగులు తెలిసిన వ్యక్తి కాబట్టి పేదల సంక్షేమానికి వీలైనన్ని సవరణలతో కూడిన పథకాలను ప్రత్యక్షంగా అందేవిధంగా చోరవ తీసుకుంటున్నారని తెలిపారు.గత ప్రభుత్వాలు రైతులను కానీ,రైతు అవసరాలను కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.తెలంగాణ సాధించిన సీయం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అద్భుతమైన పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని దేశమంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే సీయం కొత్త మండలను ఏర్పాటు దాని ద్వారా పాలన ప్రజల ముందుకే వస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ శశాంకా మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న కొత్త మండలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సహాకారంతో పూర్తి స్థాయిలో ప్రజలకు సేవలు అందించేందుకు కోటి రపాయాల వ్యయంతో పెద్దవంగర మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీరామచంద్రయ్య శర్మ,యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మాయి సుధీర్బాబు,ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్, పంచాయితీ రాజ్ ఏఈ రఘువీరారెడ్డి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, ఆర్డివో రమేష్, తహాశీల్థార్ రమేష్బాబు, ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, ఎంపిటిసి రవీందర్ నాయక్, స్థల దాతలునేహ్రూనాయక్, సోమనర్సింహరెడ్డి, యాదిగిరి రావు, ఉమమహేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, సురేష్బాబు, వెంకట్రామయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.







# మన ఊరు - మన బడి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**పెద్దవంగర, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

బడులను బలోపేతం చేస్తూ విద్యారంగాన్ని ప్రతిష్ట పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దానికనుగుణంగానే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో య.3.12 గుంటలో భూమిలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను ప్రణాళికకు అనుగుణంగా కట్టడాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకుఎలాంటి ఇబ్బదులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి ఎండి. అబ్దుల్ హై, జెడ్పీటీసి జ్యోతిర్మయి, ఆర్డీవో రమేష్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపి రాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మి, నరేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషిచేయాలని ఆర్డీవో మధుమోహన్ అన్నారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఉత్సవ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మల్సూరి, బీసీ సంక్షేమ అధికారి రవీందర్తో కలిసి ఆర్డీవో మధుమోహన్ జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతిముఖ్యమైన గ్రంథం రామయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. హిందూ ధర్మశాస్త్రంలో చాలా ప్రాచీనమైన రామాయణ గ్రంథం రచించిన మహాకవి వాల్మీకి అని, ఆయన జీవితం సైతం మనందరికి ఆదర్శప్రాయం అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవసంబంధాలు, విలువలను మహాకవి మనందరికి బోధించారని అన్నారు. మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికార రవీందర్,టీఎస్ఎస్ కళాకారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా వేట వెంకటేశ్వరుని కళ్యాణం

## రంగురంగుల విద్యుత్ దీపకాంతుల అలంకరణతో కళ్యాణమండపం

## మునుపునెన్నడు నిర్వహించనీ రీతిలో అట్టహాసంగా కళ్యాణం నిర్వహణ

**గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:**

గార్ల మర్రిగూడెం శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని కళ్యాణం కమనీయం దర్శించుకున్న భక్తులు పునీతులైనారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం గ్రామం సమీపంలో వెలసిన శ్రీవేటవెంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శుద్దపౌర్ణమి శుభసందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ ంలో స్వామివారికి పూలమాలలు, పట్టు వస్త్రాలు సమర్పించి బిందెతీర్థం, ధ్వజారోహణము ఉదయం గం.8.05లకు కలశతీర్థం, గం.11లకు ధ్వజారోహణం, గరుఢముద్ద, మధ్యాహ్నం ఒంటిగంట నుండి సా.3గం.ల వరకు స్వామివారికి గరుఢసేవలు, వంటి పూజా కార్యక్రమాలు భక్తిగా నిర్వహించారు. సాయంత్రం సుందర మూర్తులైన శ్రీవేటవెంకటేశ్వరస్వామితో పాటు భూపాల్ పట్టణంలోని ఒంటి మీసంతోట అనే ఉద్యాన వనంలో లభ్యమైన శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో, పట్టువస్త్రాలతో అట్టహసంగా అలంకరించి, అలంకరించిన సుందరమూర్తులను వైభవంగా అలంకరించిన ప్రత్యేకంగా రథంపై అలంకరించారు. జడ్పిటిసి జాటొత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచులు భూక్య బుజ్జి, అజ్మీర బన్సి లాల్, జిల్లా దేవాదాయ, ధర్మదాయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షిత్ నరేందర్, ఆలయకమిటి మాజి చైర్మన్ భూక్య కస్నానాయక్, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, పుల్లఖండం రమేష్బాబు, పలువురు ప్రముఖులు పాల్గోని రథయాత్రను ఆలయ అర్చకుల మంత్రోత్సరణ, మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ఆలయం కళ్యాణ మండపంలో నింపుకొని పూజలు నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రతీయేటా లాగే ఈయేడాది కూడ మానుకోటజిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామం వాస్తవ్యులు మల్లంవారి వంశీకులు మల్లం వెంకటనారాయణ కమల, నరేందర్ పద్మ, సతీష్ చందన దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకున్నారు. వంశపారంపర్య అర్చకులు కల్వకుంట్ల శ్రీనివాసాచార్యులు, రామాయణం శేషుస్వామి, రామాయణం రామాచార్యులు, రామాయణం మధు స్వామి, రామాయణం గోవిందుస్వామి, రామాయణం అచ్యుతానందాస్వామి, రాజుస్వామి, సనత్స్వామి, రామాస్వామి, శ్రీనివాసమూర్తి ప్రవీణ్స్వామి, వేదమంత్రోత్సరణ, మేళతాళాలు, సన్నాయిల నడుమ శాస్రోక్తంగా శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని కళ్యాణం చూడడానికి మనిషికి రెండుకళ్ళు సరిపోని విధంగా కమనీయంగా జరిగింది. ఈకళ్యాణానికి అమ్మపాలెం గ్రామస్తులు, గార్ల, మర్రిగూడెం ప్రముఖులు ఆలయకమిటీ చైర్మన్ భూక్య లక్ష్మీకస్నానాయక్ దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మీ దంపతులు, రావూరి వెంకట్రామయ్య, వెంకటరెడ్డి, మహేష్, నరేందర్, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు రాములునాయక్, పుల్లఖండం రమేష్బాబు దంపతులు, రాంబాబు దంపతులు, శ్రీనివాస్గుప్తాదంపతులు, పుల్లఖండం వేణుదంపతులు, శ్రీనివాసగుప్తా దంపతులు, కనఖ శేఖరం దంపతులు, అధికసంఖ్యలో గార్ల, మర్రిగూడెం, డోర్నకల్, అమ్మపాలెం గ్రామ ప్రజలు, చుట్టుప్రక్కల మండలాల ప్రజలు, ఇతర జిల్లాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.



# నిత్యాన్నదానంకుభారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవ స్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి ఆది వారం భారీగా విరాళాలు సమకూరాయి. భద్రాచలంకు శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వై.ప్రవీణ్చౌదరి, సూర్యమురళీకుమారి దంపతులు రూ.1,00,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. దుగ్గి రాల శ్రీలక్ష్మి పేరున కుటుంబసభ్యులు రూ. 1,00,000ల విరాళం, అదేవిధంగా సింగంరెడ్డి హేమ బిందు రూ.50,011ల విరాళాన్ని దేవస్థాన అధికారు లకు అందజేశారు. ముందుగా శ్రీస్వామి వారి దర్శనం చేసుకున్న వీరు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.